గురువారం 18 ఏప్రిల్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎంపై రాయి ఘటనలో
బోండా ఉమాను ఇరికించే కుట్ర
- చంద్రబాబు నాయుడు

జగన్ రెడ్డి డ్రామాలకు
బీసీలే బలిపశువులా?
- అచ్చెన్నాయుడు

కాపులంటే.. అంత కక్ష
ఎందుకు జగన్‌రెడ్డి?
- చిన రాజప్ప, నిమ్మల

4



## రామరాజ్యాన్ని తెచ్చేది..

# కూటమే!



- నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి సంకల్ప కంకణం
- ప్రజాగళం వేదిక నుంచి చంద్రబాబు, పవన్ ప్రకటన
- సంపద చెట్లకు కాయదు.. సృష్టించాలి
- సంక్షేమ జపం చేస్తూనే పథకాలు రద్దు చేశాడు
- జగన్‌పై ధ్వజమెత్తిన తెదేపా అధినేత చంద్రబాబు
- కూటమి వస్తుందని తెలిసే జగన్‌కు బీపీ
- పేదలను దోచేసి క్లాస్ వార్ అంటున్నాడు
- రాష్ట్రాన్ని దగా చేసిన జగన్‌ను వదలొద్దు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు
- కూటమిని నిండు మనసుతో ఆశీర్వదించమన్న నేతలు

2

83

కౌంట్‌డౌన్

## కామెంట్రీ



జగన్‌పై పడిన గులకరాయి ఘటన డ్రామా అని తేలిపోయింది. వైసీపీ అభాసుపాలైంది. అయితే కథను రక్తికట్టించడానికి, తమను ఇరికించడానికి వైసీపీ ప్రోద్బలంతో పోలీసులు కొత్త డ్రామాకు తెరలేపుతున్నారని బుధవారం విపక్షం నిప్పులు చెరిగింది.

ఎదురుదెబ్బ తిన్నగాని
బుద్ధిరాని నియంతా..
డ్రామాలతా నెగ్గగలవ
చంద్రబాబు సచ్ఛీలత!

గిరగిందం తిప్పినావు
గులకరాయి కట్టుకథ..
విపక్షాన్ని గెలవలేని
పన్నాగమె నీది కద!!

నీ కక్షల పాపాలకు
రిటను గిఫ్ట్ లేకపోదు
జనమంతా కూటమితో
కలిసి నీకు ఇవ్వగలరు!

డమ్మాబుస్సు డ్రామాలను
ఎన్నాళ్లని ఆడగలవు..!
వైసీపీ విజయాలను
ఏ ఫేసుతా అడగగలవు!!

-మహాదేవ

జగన్‌లా నీచరాజకీయాలు చేయడం

# మాకు చేతకాదు

- మంగళగిరి పర్యటనలో నారా లోకేష్ వ్యాఖ్య
- యువనేత సమక్షంలో 220 మంది టీడీపీలో చేరిక

- వివరాలు 5 పేజీలో..




నేటి నుంచే రాష్ట్రంలో
నామినేషన్ల పర్వం
9

బోండా ఉమాపై తప్పుడు కేసు
బనాయించకుండా చూడాలి
- ఈసీ, డీజీపీ, సీఈవోకి వర్ల లేఖలు
9

గులకరాయి డ్రామాలో
పాత్రధారులైన పోలీసులను
వదలిపెట్టం: పట్టాభి
11

వైసీపీ ఘోరంగా
ఓడిపోతోందని చెబుతున్న
11 సర్వేలు: షరీఫ్
11



శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదుటిన ఇలా సూర్య తిలకం మెరిసింది.

22

## గులకరాయితో

# జగన్ అభాసుపాలు

- తెదేపా నేత బోండాను ఇరికించేందుకు కుట్ర
- పోలీసుల అదుపులో అనుచరుడు దుర్గారావు
- బోండా పేరు చెప్పమంటూ పోలీసుల వత్తిడి
- మీడియాకు పొక్కకుండా పోలీస్ విచారణ గోప్యం
- దర్యాప్తు తీరుపై భగ్గుమన్న తెదేపా అధినేత చంద్రబాబు
- బీసీ యువతను ఇరికిస్తున్నారంటూ అచ్చెన్న ఆగ్రహం
- 'కోడికత్తి'లో దళితుడుని ఇరికించారని వ్యాఖ్య
- జగన్‌ది సానుభూతి డ్రామా అంటూ బోండా మండిపాటు
- సజ్జల వత్తిడితో కేసు రూటుమారుస్తున్నారని వ్యాఖ్య
- బోండాను టార్గెట్ చేయడంపై స్థానికుల ఆగ్రహం
- జగన్‌కు రాయి తగిలి ఐదు రోజులు పూర్తి
- దర్యాప్తులో పురోగతి లేదంటూ ఘాటు విమర్శలు

8

# రామరాజ్యాన్ని తెచ్చేది.. కూటమే!

- నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి సంకల్ప కంకణం
- ప్రజాగళం వేదిక నుంచి చంద్రబాబు, పవన్ ప్రకటన
- సంపద చెట్లకు కాయదు.. సృష్టించాలి
- సంక్షేమ జపం చేస్తూనే పథకాలు రద్దు చేశాడు
- జగన్‌పై ధ్వజమెత్తిన తెదేపా అధినేత చంద్రబాబు
- కూటమి వస్తుందని తెలిసే జగన్‌కు బీపీ
- పేదలను దోచేసి క్లాస్ వార్ అంటున్నాడు
- రాష్ట్రాన్ని దగా చేసిన జగన్‌ను వదలొద్దు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు
- కూటమిని నిండు మనసుతో ఆశీర్వదించమన్న నేతలు



పెడన (చైతన్యరథం): 'శ్రీరామనవమి శుభదినాన రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాం. నవమి రోజున కూటమిని ఆశీర్వదించటానికి ప్రజాగళానికి ఇంత మంది రావడం చూస్తుంటే -మన గెలుపు ఎవ్వరూ ఆపలేరని అర్థమవుతుంది. సుపరిపాలన అంటే రామ రాజ్యం గుర్తుకొస్తుంది.కూటమిని ఆశీర్వదిస్తే రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించే భాధ్యత తీసుకుంటాం. ఇది జరగాలంటే శ్రీరాముడు రావణాసురుడిని వధించినట్లు రాష్ట్రప్రజలు జగనాసురుడిని వధించాలి' అని టీడీపీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాయంగా అధికారంలోకి వచ్చేది, అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది కూటమి ప్రభుత్వమేనని రెండు పార్టీల అగ్రనేతలు సంయుక్తంగా ప్రకటించారు. మచిలీపట్నం జిల్లా పెడనలో బుధవారం నిర్వహించిన ప్రజాగళానికి అశేషంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి నేతలిద్దరూ ఉత్సాహంగా మాట్లాడారు. చంద్రబాబు తన ప్రసంగంలో 'అన్ని వర్గాలను నట్టేట ముంచిన సైకో జగన్‌కు కొత్త పేరు పెట్టానని, అది జె-గన్ రెడ్డి' అని ప్రకటించి ఆహూతులను ఉత్సాహపర్చారు. ఏ సర్వేలు చూసినా కూటమి గెలుపునే సూచిస్తున్నాయని, ఇక్కడి నుంచి ఎంపీగా బాలసౌరి, ఎమ్మెల్యేగా కృష్ణప్రసాద్ గెలుపు తథమని బాబు ప్రకటించారు. ఐదేళ్లలో జగన్ గుద్దిన గుద్దులకు ప్రజలు నీరసించిపోయారు. కోడి కత్తులు, గొడ్డలివేటులు దాటి గులకరాయి డ్రామాతో వస్తున్న జగన్‌ను ఎప్పుడెప్పుడు ఇంటికి పంపుదామా? అని ఎదురు చేస్తున్నారన్నారు. మా ఇద్దరిపై రాళ్లదాడికి పురికొల్పిన జగనే -ఇపుడు తనపై రాయి పడేసరికి ఎదురు దాడికి దిగుతున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై పడిన రాయి దొరకలేదంటే అది నాటకమేగా అని వ్యంగ్యవ్యాఖ్యలు చేశారు. ఓటును అమ్ముకోవద్దని హితవు పలుకుతూ -'మా వద్ద నీతి, నిజాయితీ, నిస్వార్థాలు ఉన్నాయి. మరలా మీ జీవితాల్లో వెలుగులు నింపే సామర్థ్యం ఉంది. మావి మూడు జెండాలే. కానీ ఒకే అజెండా. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ' అని చంద్రబాబు ప్రకటించారు. 20నుంచి 30మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు వైకాపాకు రాజీనామా చేసి కూటమిలో చేరుతున్నారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీలు.. అందరినీ పెడన సభనుంచి ఎన్డీయేలోకి ఆహ్వానిస్తున్నా అని చంద్రబాబు పిలుపునిచ్చారు. సర్వనాశనమైన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే -అందరి సహకారం కావాలని చంద్రబాబు అన్నారు.

## చెట్లకు కాయదు.. సంపద సృష్టించాలి

విభజన తరువాత 2014లో అధికారంలోకి వచ్చిన తెదేపా.. అహరహం కష్టపడి రాష్ట్రాన్ని నిలబెట్టింది. అభివృద్ధిలో ఎన్డీయే, పవన్ కల్యాణ్ మనకు అండ య్యారు. పట్టిసీమ పూర్తి చేశాం. పోలవరాన్ని ఒక రూపానికి తెచ్చాం. మళ్లీ తెదేపా అధికారంలోకి వచ్చి వుంటే, మొదలుపెట్టిన ప్రాజెక్టులు పూర్తిచేసి అద్భుతాలే సాధించేవాళ్లం. అధికారంలోకి వచ్చిన జగన్ -పోల వరాన్ని గోదారిపాలు చేశాడు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్నే విధ్వంసం చేశాడు. సంపద చెట్లకు కాయదు, సృష్టించాలి. అందుకు కష్టపడాలి. హైదరాబాద్‌ను ఆ తీరునే అభివృద్ధి చేసిచూపించాను. సంపద సృష్టించడం తెలిసిన వాడిని. కూటమి అధికారంలోకి రాగానే అద్భుతాలు సాధించకుందాం' అని చంద్రబాబు వివరించారు. పెడనను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని, బందరు పోర్టు, రాజధాని అమరావతి నిర్మాణం జరిగితే.. పెడన అద్భుతమైన టౌన్‌షిప్‌గా ఎదిగి పిల్లలకు ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చి ఉండేవన్నారు.

## సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్

సంక్షేమ జపం చేసే జగన్, తెదేపా తీసుకొచ్చిన 100 సంక్షేమ పథకాలు ఎందుకు రద్దు చేశాడని బాబు నిలదీశారు. నకిలీ రత్నలు తెచ్చి నవరత్నాలంటూ జనం నెత్తిన పెట్టాడని, మాటా మడమా తిప్పనంటూనే ఇచ్చిన హామీలన్నీ గాలిలో కలిపేసిన మోసగాడు జగన్ అని దుయ్యబట్టారు. కృష్ణానది పక్కనేవున్నా ఇసుక దొరకని పరిస్థితి తెచ్చి 40 లక్షలమంది భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టిన జగన్‌ను క్షమించకూడదన్నారు. రాష్ట్రాన్ని 30యేళ్ల వెనక్కి తీసుకెళ్లిన జగన్ -పోలీసులు, ఉద్యోగ వర్గాలను దెబ్బతీశాడన్నారు. జీతాలివ్వలేని స్థితి రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు. భూ పరిరక్షణ చట్టం పేరిట కొత్త చట్టం తెచ్చి -ప్రజల ప్రయివేట్ ఆస్తులను లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను దిగమింగి -తాగునీటి సౌకర్యాన్నీ దెబ్బతీశాడన్నారు. కమిషన్లకు కక్కుర్తిపడి జగన్ దెబ్బతీసిన బందరు పోర్టును బాధ్యత తీసుకుని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీలకు డిక్లరేషన్ ప్రకటించామని, ముస్లింలకూ డిక్లరేషన్ ప్రకటిస్తామని హామీ ఇస్తూ.. 'సూపర్' పథకాల ద్వారా భవిష్యత్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. సైకో అండ చూసుకుని రెచ్చిపోతున్న వైసీపీ మూకలను అధికారంలోకి రాగానే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించి చక్కటి అభివృద్ధినిచ్చే బాధ్యత నాదని అంటూ 'నాయకులను, కార్యకర్తలను రాబోయే 25 రోజులు కష్టపడాలని కోరుతున్నా. ప్రజలకు అండగా నిలబడి ఓట్లేయించే బాధ్యత తీసుకోండి. మిమ్మల్ని గౌరవించే బాధ్యత కూటమి తీసుకుంటుంది. పొత్తుల కారణంగా పార్టీకి త్యాగం చేసిన కొనకళ్ల నారాయణ రావు, వేదవ్యాస్‌లాంటి నేతలకూ అధికారంలోకి రాగానే తగు న్యాయం చేస్తామన్నారు. రాబోయే కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం చేస్తాం' అని చంద్రబాబు ప్రకటించారు.

## కూటమి వస్తుందని తెలిసే జగన్‌కు బీపీ: పవన్

కూటమి అధికారంలోకి వస్తుందని తెలిసేసరికి జగన్‌కు బీపీ పెరిగిపోతోందని, ఎన్ని కుయుక్తులు పన్నినా జనసేన- తెలుగుదేశం- బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే ప్రజాధనం, ప్రకృతి సంపదను లూటీ చేసిన ప్రతి ఒక్కరికీ శిక్షపడేలా చేస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. భీమవరం నుంచి పిఠాపురం వెళ్లిపోయానని జగన్ పిచ్చికూతలు కూస్తున్నాడు. 70మంది సిట్టింగులను ఎందుకు మార్చాడు? పెడన ఎమ్మెల్యేను మరో సెగ్మెంట్‌కు ఎందుకు పంపాడో జగన్ నోరు విప్పాలని పవన్ డిమాండ్ చేశారు. ఐదేళ్లలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశావ్. ఆడబిడ్డలకు రక్షణ లేదు. రైతులు కన్నీరు కారుస్తున్నారు. నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంతమందిని ఏడిపించిన దుష్టప్రభుత్వాన్ని ప్రజలంతా ఐక్యంగా ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

## పేదలను దోచేసి.. క్లాస్‌వార్ అంటున్నాడు

వైసీపీ అధికారంలోకి రాగానే మొదట పొట్టకొట్టింది పేదవాడినే. రూ.337 కోట్ల జాతీయ ఉపాధి హామీ నిధులు దారిమళ్లించారు. రాష్ట్ర అవకతవకలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి సాధ్వీ నిరంజన్ పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. పోలీసుల శ్రమ దోపిడీ చేసిన వ్యక్తి జగన్. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ.450 కోట్లు దారి మళ్లించాడు. 900 చేనేత సంఘాలకు ఆప్కో నిధుల రాకుండా చేశాడు. మత్స్యకారుల పొట్టకొట్టాలని జీవో నెంబర్ 217 తీసుకొచ్చాడు. ఇతనా క్లాస్‌వార్ గురించి మాట్లాడేది అని పవన్ నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్లలో రూ.27,500 కోట్లు దోచుకున్నాడంటూ, ఏ వ్యవస్థనూ వదలకుండా దోపిడీతో అన్ని వ్యవస్థలనూ భ్రష్టుపట్టించిన జగన్‌ను ఉపేక్షించవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.



### అతని నోరే పెద్ద డ్రైనేజ్

గత ఏడాది మచిలీపట్నంలో జనవాణి నిర్వహిస్తే... ఎమ్మెల్యే అవినీతి, దురాగతాలు, దోపిడీపై లెక్కలేనన్ని ఫిర్యాదులు వచ్చాయని వివరిస్తూ.. ఐదేళ్ల కాలంలో పెడనలో డ్రైనేజ్ పనులు చేయలేకపోయాడు, అతని నోరే పెద్ద అవినీతి డ్రైనేజీగా మార్చేశాడని దుయ్యబట్టారు. పెడన నియోజకవర్గంలో దాదాపు 18 వేలమంది కలంకారీ, చేనేత వృత్తి కార్మికులు ఉన్నారు. ఇటీవల అప్పుల బాధతో పద్మనాభం, నాగలీలావతి దంపతులు బిడ్డతో సహా అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏ ఒక్క చేనేత కార్మికుడు చనిపోకూడదన్నదే మా కూటమి లక్ష్యం. వారికి అండగా నిలబడే బాధ్యత తీసుకుంటామని పవన్ హామీ ఇచ్చారు.

### నీలి విప్లవం తీసుకొస్తాం

రాష్ట్రంలో దాదాపు 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతముంది. ప్రతి 35 కిలోమీటర్లకు జెట్టీ నిర్మిస్తాం. అధికారంలోకి రాగానే 13 జెట్టీల పనులు ప్రారంభిస్తాం. మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోకుండా ఇక్కడే ఉపాధి లభించేలా చూస్తాం. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉండేలా నీలి విప్లవానికి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. మేము రాష్ట్రాన్ని గుండెల్లో పెట్టుకుంటాం. కూటమి అభ్యర్థులను గెలిపించండి. జగన్ భయపడేంత బలమైన మెజారిటీతో గెలిపించండి. కుల వివక్ష తీసుకొచ్చి మాలో మేము కొట్టుకోవాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకే చంద్రబాబుని, నన్ను మా సామాజికవర్గం వ్యక్తులతో తిట్టిస్తాడు. ఆయన ఎన్ని కుయుక్తులు పన్నినా ఆశ నెరవేరదు. మీరు తిట్టే కొద్దీ మేము బలపడతాం తప్ప బలహీన పడమని జగన్‌ను పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

### నిండు మనసుతో ఆశీర్వదించండి

'రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఉద్యోగులు, రైతులు, ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టకూడదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు పడేలా చూస్తాం. రైతులు సంతోషంగా ఉండాలనే కూటమిలోని మూడు పార్టీలు త్యాగాలుచేసి ప్రజల ముందుకు వచ్చాం. నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నాం' అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.





చైతన్యరథం

- తిట్టడం తప్ప నీకెం తెలుసు నీతుల నాని?
- తాడేపల్లిలో పెద్ద సైకో జగన్... బందర్‌లో బుల్లి సైకో కిట్టు
- ఎన్డీయే ప్రభుత్వ హయాంలో బందర్‌కు పూర్వ వైభవం
- మచిలీపట్నం వారాహి విజయభేరి సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్

# బందర్‌కు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పగలవా?

అమరావతి, చైతన్యరథం: మచిలీపట్నం ఎమ్మెల్యే నీతుల నానికి తమను ఎప్పుడూ తిట్టడం తప్ప తన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఎక్కడ చూసినా కమిషన్లే కనిపిస్తాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పొద్దున లేస్తే నీతులు చెప్పడం కాకుండా బందర్ అభివృద్ధికి చేసింది ఏదో చెప్పగలవా అని పేర్ని నానిని వీరు ప్రశ్నించారు. ఇప్పుడు నీతుల నాని పోయి బుల్లి కిట్టు వచ్చాడని, ఇతను బందర్‌లో రౌడీ రాజ్యం చెలాయిసున్నాడని, ఎందరో మహానుభావులకు నెలవైన మచిలీపట్నాన్ని గంజాయి కేంద్రంగా మార్చారని విరుచుకుపడ్డారు. ఇక్కడి యువతతో పోల్చుకుంటే ఎమ్మెల్యే కొడుకు అయినంత మాత్రాన బుల్లి కిట్టుకు ఉన్న ప్రత్యేకత ఏముందని, మీ రక్తం ఏమైనా నీలి రంగులో పారుతుందా అని ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి మచిలీపట్నంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పాల్గొన్నారు.

## సైకో జగన్ జిల్లాలో సైకోని తయారు చేశాడు: చంద్రబాబు

మచిలీపట్నం ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ "సైకో జగన్ ఒక్కో జిల్లాకి ఒక్కో సైకోని తయారు చేశాడు. మమ్మల్ని మానసికంగా దెబ్బ తీయాలని చూస్తున్నాడు. కృష్ణా జిల్లాలో ఇద్దరు నానిలు మంత్రులుగా పదవులు వెలగబెట్టారు. ఒకరు బూతుల నాని, ఇంకొకరు నీతుల నాని. బందరులో ఉన్న నీతుల నాని మాట్లాడితే చెప్పులు చూపుతూ కథలు చెబుతాడు. ఆ కథలు చెప్పే ముందు బందరుకు ఏం చేశావో చెప్పే ధైర్యం ఉందా?' అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. జగన్ నీకు మంత్రి పదవి ఇచ్చింది శ్రీ పవన్‌కళ్యాణ్ గారిని, నన్ను తిట్టడానికా అని నిలదీశారు. బుల్లెట్లకే భయపడని మేము వీళ్లకు భయపడతామా? అన్నారు. బందరు అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చావంటే సమాధానం చెప్పలేని నీతుల నాని మాటలకు విలువెక్కడుందన్నారు. "వారాహి నుంచి నీతుల నానికి సవాలు విసురుతున్నా.. బందరుకి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పు. బందరులో అభివృద్ధి ఉందో లేదో గాని ఎక్కడ చూసినా ముడుపులు మాత్రం ఉన్నాయి. బందరు బైపాస్‌లో నితీష్ అనే వ్యక్తి రూ.150 కోట్లతో మాల్ కడితే ఎన్‌ఓసీ ఇవ్వకుండా ఈ నీతుల నాని అడ్డుపడ్డాడు. ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి మెమోరియల్ కడదామంటే ఎన్‌ఓసీ ఇవ్వకుండా అడ్డుపడ్డాడు ఈ నీతుల నాని. వారాహి నుంచి మాటిస్తున్నాం మేం అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే మెమోరియల్ కు ఎన్‌ఓసీ ఇస్తాం. బందరు తమ్మనవారి సత్రం భూమి వెయ్యి గజాలు కబ్జా చేసింది ఎవరు? రంగనాయకస్వామి ఆలయంలో గుడిని గుడిలో ఉండే లింగాన్ని కూడా మింగేసి నీతులు చెబుతాడు ఈ నాని" అని చంద్రబాబు విరుచుకుపడ్డారు.

## నాని పోయి బుల్లి కిట్టు వచ్చాడు

"ఇప్పుడు నీతుల నాని పోయి బుల్లి కిట్టు వచ్చాడు. పెద్ద సైకో జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటే పిల్ల సైకో కిట్టు ఇక్కడ తయారయ్యాడు. బందరులో గంజాయి బ్యాచ్‌లు, రౌడీలు, గొడవలు, సెటిల్మెంట్ల వ్యవహారం మొత్తం కిట్టూనే చూస్తాడు. చివరికి ఆడబిడ్డలపై అఘాయిత్యం చేసే పరిస్థితికి వచ్చారు. నీతుల నాని ముందు వీటికి సమాధానం చెప్పాలి. మాట్లాడితే నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీలని జగన్ అంటారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గుడు, శిరో ముండనం చేసిన వ్యక్తిని ఎమ్మెల్యేగా నిలబెట్టిన వ్యక్తి. ఎనిమిది మందిని సామూహికంగా శిరోముండనం చేసిన వ్యక్తికి శిక్ష పడింది. అతను ఎమ్మెల్యే అభ్యర్థి. జడ్జిలను తిట్టిన కేసులో ఇంటర్ పోల్ వెతుకుతున్న నింధితుల్ని పక్కన పెట్టుకుని తిరిగే పరిస్థితికి వచ్చాడు. రాష్ట్రానికి తీవ్ర గాయం చేసిన వ్యక్తి జగన్. విధ్వంసం, రౌడీయిజం, అవినీతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. కోల్లు రవీంద్ర మీద మీ శాసనసభ్యుడు పెట్టిన తప్పుడు కేసును మర్చిపోం. ఏదో ఒక రోజున మీకు అదే జరుగుతుంది" అని చంద్రబాబు హెచ్చరించారు.

## అతని కొడుకు దిగి వచ్చాడా: పవన్ కళ్యాణ్

విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రంలోని యువతకు బందరు ఎమ్మెల్యే కొడుకుకి ఏంటి తేడా..? అతనికున్న అదనపు అర్హతలు ఏంటి..? అయనేమైనా పైనుంచి దిగివచ్చాడా..? ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా..? మీ రక్తం ఏమైనా నీలి రంగులో పారుతోందా..? జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఎంతో ప్రయత్నిస్తుంటాడు. స్థానిక ఎమ్మెల్యేతో నన్ను బూతులు తిట్టిస్తుంటాడు. మేము మేము కాపులం అంటూ ఇష్టానుసారం తిడతాడు.

ఎందుకు ఈ బలుపు..? జగన్ కు ఊడిగం చేసి కుక్క పిల్లలా ఉండాలంటే ఉండొచ్చు. అంతే కానీ కులం పేరు తీసుకొచ్చి ఇష్టానుసారం మాట్లాడితే జాగ్రత్త. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు. మర్యాద ఇచ్చినప్పుడు దానిని నిలబెట్టుకో... పిచ్చివాగుడు వాగడం మానేయ్... నాతో గొడవ పెట్టుకుంటే అదే చచ్చే వరకు అన్నది గుర్తు పెట్టుకో. చంద్రబాబు హయంలో పెద్దిరెడ్డి మీద ద్వేషం పెంచుకుంటే వాళ్లు రాష్ట్రంలో తిరిగేవాళ్లా..? వాళ్ల ప్రాంతంలోకి ఇతరులు రాకూడదని హుకుం జారీ చేస్తారు. వాళ్లు మాత్రం రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి దోచుకోవచ్చు. అన్యాయం మీద సామాన్యుడు గుండె పగిలి తిరగబడితే ఎలా ఉంటుందో చూపిస్తా" అని హెచ్చరించారు.

## ఇంత దిగజారి మాట్లాడిన ముఖ్యమంత్రి ఎవరూ ఉండరు

"నేను ఏనాడూ జగన్ గారి సతీమణి గురించిగాని... వారి కుటుంబ సభ్యుల గురించిగానీ మాట్లాడలేదు. ఈ ముఖ్యమంత్రి మాత్రం ఇష్టానుసారం దిగజారి మాట్లాడుతున్నాడు. వ్యక్తిగత విషయాలను ప్రజా వేదికల్లో మాట్లాడుతూ మరింత దిగజారిపోతున్నాడు. పెళ్లాం అనే మాటను ఎవరూ.. ఎప్పుడు ఇతరుల భార్యలను ప్రస్తావిస్తూ ఉపయోగించరు. కానీ ముఖ్యమంత్రి మాత్రం పదే పదే అదే మాటను వాడుతూ ఏం మాట్లాడుతున్నాడో కూడా అదుపు లేకుండా మాట్లాడుతున్నాడు. సొంత చెల్లి జీవితాన్ని రోడ్డు మీదకు నెట్టేవాడు... ఆమెను గోడకు కొట్టేవాడు ఇంతకన్నా ఏం మాట్లాడగలడు. వ్యక్తిగత విషయాలు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి ప్రజల ముందు మరింత చులకన అవుతున్నాడు. చంద్రబాబు కూడా జగన్ లా పాలించి ఉంటే అసలు అన్ని రోజులు జగన్ రోడ్లపై తిరిగేవాడా..? అధికారంలోకి వచ్చేవాడా..? ప్రజలు ఆలోచించాలి. నేను కూడా పాలసీపరంగా చంద్రబాబుతో విబేధించినా ఏనాడు వ్యక్తిగతంగా ఆయన నన్ను దూషించలేదు. ప్రజాస్వామ్యయుతంగానే ప్రవర్తించారు" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే బందర్‌కు పూర్వవైభవం తీసుకువస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగానికి విద్యుత్ సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటామని, 217 జీవో రద్దు చేసి మత్స్యకారులను ఆదుకుంటామని, వలలు, బోట్ల మీద మెరుగైన సబ్సిడీ ఇస్తామని, మచిలీపట్నం పోర్టు పూర్తి చేసి బందరుకు పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చారు. అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత మాది.. మమ్మల్ని ఆశీర్వదించే బాధ్యత మీది అని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అన్నారు.



# జగన్ రెడ్డి డ్రామాలకు బీసీలే బలిపశువులా?

- ఐదేళ్లలో వందల మంది బీసీల ప్రాణాలు తీశారు
- 'గులకరాయి' డ్రామాలో బీసీలను బలిచ్చే కుట్ర సిగ్గుచేటు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు



అమరావతి, చైతన్యరథం: సానుభూతి కోసం చేసిన గులకరాయి డ్రామా లో బీసీ బిడ్డను బలిచ్చేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని, గతంలో కోడికత్తి డ్రామాలో ఒక దళిత బిడ్డను ఐదేళ్లపాటు జైలుపాల్జేశారని, ఇప్పుడు బీసీ వర్గానికి చెందిన సతీష్ అనే అమాయకపు యువ కుడిని ఇరికిస్తున్నారని టీడీపీరాష్ట్ర అధ్య క్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "డబ్బు లిస్తామని తీసుకెళ్లారు. మాట తప్పి మద మ లిప్పి డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొ ట్టారు. ఎర్రని ఎండలో రోజంతా తిప్పారు. జే-బ్రాండ్ మద్యం పోసి మతి భ్రమించేలా చేశారు. కోడికత్తి డ్రామా సమయంలో అధికారంలో ఉన్నవారే బాధ్యత వహించాలన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరే. బాధ్యత వహించాల్సింది మీరే. కానీ ప్రతిపక్షాలపై నెట్టేయాలనుకోవడానికి సిగ్గుపడాలి. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు మీరు చేస్తున్న మోసం, దగా, వంచనకు మిమ్మల్ని మీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలంతా సిద్ధమైపోయారు. ప్రజల్లో మొదలైన తిరుగుబాటుతో వైసీపీ నేతల్లో అసహనం పెరిగిపోతోంది. దాన్ని తెలుగుదేశం పార్టీపై చూపుతామంటే చూస్తూ ఊరుకునేది లేదు. జగన్‌రెడ్డిలో మంచి యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయి. రాజ కీయాలకు బదులు సినిమా ఇండస్ట్రీలోకి వెళ్లి ఉంటే దేశం గర్వించే మంచి నటుడు అయ్యేవాడు. చిన్న గులకరాయి తగిలితే ఏదో జరిగిపోయిందంటూ డ్రామాలాడుతున్నారు. కిరాయి ఇస్తామని ఇవ్వకపోవడంతో గులకరాయి విసిరితే తెలుగుదేశం పార్టీకి ఏం సంబంధం? 24 క్లెమోర్ బాంబులు పేలి 15 అడుగుల మేర ఎగిరి పడిన వ్యక్తి కూడా ఏ రోజూ సానుభూతి కోసం ప్రయత్నించలేదు. కానీ, గులకరాయి తగిలితే సానుభూతి డ్రామాలు ఆడటానికి సిగ్గనిపించడం లేదా? ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నందుకు రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారు. ఇప్పటికైనా మీ డ్రామాలకు బీసీలను బలివ్వాలనే ఆలోచన మానుకోండి" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కాపులంటే అంత కక్ష ఎందుకు జగన్‌రెడ్డి?

- గులక రాయి కేసులో బీసీలు, కాపుల్ని బలి పశువుల్ని చేసే కుట్ర
- టీడీపీ శాసనసభ్యులు చిన రాజప్ప, నిమ్మల రామానాయుడు





అమరావతి, చైతన్యరథం: జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి కాపులను రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా అణచివేస్తూ అక్రమ కేసులతో కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, కాపులంటే జగన్‌రెడ్డికి అంత కక్ష ఎందుకు అని టీడీపీ ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన రాజప్ప, నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "గులకరాయి కేసులో బోండా ఉమామహేశ్వరరావును ఇరికించేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నారు. గులకరాయి డ్రామా అడ్డం తిరగడంతో బీసీలు, కాపుల్ని బలిపశువుల్ని చేసే కుట్రకు జగన్‌రెడ్డి తెరతీశారు. రాయి విసిరారంటూ అమాయకులైన బీసీ యువకుల్ని అదుపులోకి తీసుకుని 3 రోజుల నుంచి చిత్రహింసలకు గురిచేస్తున్నారు.

ఈ ఘటనకు కాపు నేత బోండా ఉమాను భాద్యునిగా చేస్తూ అక్ర మ కేసు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు గులకరాయి ఘటనకు బోండా ఉమాకు సంబందం ఏంటి? సానుభూతి కోసం డ్రామాలాడారు, ప్రజలకు తెలిసిపోయాక ప్రతిపక్ష నేతలపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బోండా ఉమాపై అక్ర మ కేసు పెట్టేందుకు యత్నించటం అంటే కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. వైసీపీ వైఫల్యాలు, అరాచకాల్ని బోండా ఉమ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారనే జగన్ కక్ష్య సాధిస్తున్నారు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా కాపులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి. లేకుంటే కాపుల కసి తీరేలా వైసీపీని చిత్తు చిత్తుగా ఓడిస్తారు" అని చినరాజప్ప, నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఏపీలో రామరాజ్య పాలన

- శ్రీరామనవమి సందర్భంగా చంద్రబాబు ఆకాంక్ష
- రామతీర్థం ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
- రాష్ట్రంలో దేవాలయాలను సంరక్షిస్తాం..
- భక్తుల మనోభావాలను కాపాడతామన్న చంద్రబాబు
- సీతారాముల దయ అన్ని కుటుంబాలపై ఉండాలన్న లోకేష్
- ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రజలకు నేతల శుభాకాంక్షలు

N Chandrababu Naidu @ncbn · 1h
ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. నవమి అనగానే నాకు నాడు కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయంలో చేసిన అభివృద్ధి గుర్తుకు వచ్చింది. దీనితో పాటు మూడేళ్ల క్రితం విజయనగరం రామతీర్థం ఆలయంలో శ్రీరాముని విగ్రహం తలను తొలగించిన దారుణ ఘటనా గుర్తుకు వచ్చింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక... Show more



అమరావతి (చైతన్యరథం): పాలకులు తన కుటుంబంకంటే ప్రజల ఆనందమే ముఖ్యమని భావించాలని రామ కథ చెబుతోందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్రేతాయుగం నాటి రామరాజ్యం గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నా మంటే. ప్రజల మనోభావాలకు అను గుణంగా సాగిన శ్రీరాముడి పాలనే కారణ మన్నారు. అలాంటి పాలనలోనే ఊరు పచ్చగా ఉంటుందని.. సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుభిక్షమైన, సుఖశాంతులతో కూడిన రామరాజ్యం లాంటి పాలన రావాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు...

**రామతీర్థం దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం**

శ్రీరామనవమి అనగానే నాడు కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయంలో చేసిన అభివృద్ధి గుర్తుకొచ్చింది. దీంతోపాటు మూడేళ్ల క్రితం విజయనగరం రామతీర్థం ఆలయంలో శ్రీరాముని విగ్రహం తలను తొలగించిన దారుణ ఘటనా గుర్తుకొచ్చింది. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక దేవాలయాలపై దాడులు పెరిగాయి. రథాలు తగలబడ్డాయి. అర్చకులపై దాడులు జరిగాయి. కలియుగ వైకుంఠ దైవం తిరుమల ఏడుకొండల వాడి పుణ్యక్షేత్రం సహా అనేక హిందూ దేవాలయాల పవిత్రత దెబ్బతీసే అనేక దుండగ చర్యలు చోటుచేసుకున్నాయి. ఏ ఒక్క ఘటనలోనూ నిందితులు అరెస్టు కాలేదు. భక్తుల మనోభావాలు కాపాడేందుకు ఏ ఒక్క ప్రయత్నమూ ప్రభుత్వం చేపట్టలేదు. 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ సుమారు 160 ఘటనలు జరిగినా ప్రభుత్వం అది సమస్యే కాదన్నట్లు అలక్ష్యం చేయడం భక్తులను మరింత బాధించింది.

ఈ క్రమంలోనే రామతీర్థం ఆలయంలో రాములోరి తలను విగ్రహంనుంచి తొలగించి అక్కడే ఉన్న కోనేరులో పడేసిపోయారు. ఈ శ్రీరామ నవమి రోజు చెపుతున్నా. టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒంటిమిట్ట మాదిరిగా రామతీర్థం దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో దేవాలయాల రక్షణకు, పవిత్రతను కాపాడేందుకు ప్రథమ ప్రాధాన్యతనిస్తాం. ప్రజావాక్కును శిరసావహించే రామరాజ్యాన్ని ప్రజలకు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

**సీతారాముల దయ అందరి కుటుంబాలపై ఉండాలి: లోకేశ్**

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపాలనకు పెట్టింది పేరైన శ్రీరామచంద్రమూర్తి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సీతారాముల దయ అందరి కుటుంబాలపై ప్రసరించి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

# సీఎంపై రాయి ఘటనలో బోండా ఉమాను ఇరికించే కుట్ర

- తప్పు చేసే అధికారులూ... బీకేర్ ఫుల్... మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు.
- నీచమైన డ్రామాలతో అభాసుపాలయిన అధికార పార్టీ
- అధికార దుర్వినియోగంపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరు గుతున్న కొద్దీ అధికారపార్టీ కుట్రలను మరింత పెంచు తోందని, దీన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండి స్తోందని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన బుధవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "సీఎంపై రాయి దాడి విషయంలో తప్పుడు ప్రచారాలు, సింపతీ డ్రామాలతో వైసీపీ అభాసుపాలయ్యింది. హత్యాయత్నం అంటూ తెలుగుదేశం పార్టీపై బురద వేయాలని చేసిన ప్రయత్నాలను ప్రజలు ఛీ కొట్టడంతో ఆ పార్టీ పీకల్లోతు బురదలో కూరుకుపోయింది. నాలుగు రోజులు గడుస్తున్నా దీనిపై పోలీసు ఉన్నతా ధికారులు స్పష్టమైన ప్రకటన చేయలేకపోయారు. వీళ్లే నిందితులు అంటూ వడ్డెర కాలనీకి చెందిన యువకులను, మైనర్లను పోలీసులు తీసుకుపోయారు. దీనిపై ఆ కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. అసలు రాయి విసిరింది ఎవరు..కారణాలు ఏంటి.. వాస్తవాలు ఏమిటో చెప్ప కుండా మళ్లీ కుట్రలకు ప్రభుత్వం నీచపు ప్రయత్నాలు చేస్తోంది. టీడీపీ నేతల ప్రోద్బలంతోనే దాడి జరిగిందని చెప్పడం కోసం, నమ్మించడం కోసం పోలీసు శాఖతో ప్రభుత్వం తప్పులు చేయిస్తోంది.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, టీడీపీ ముఖ్యనేతలను ఎలాగైనా కేసుల్లో ఇరికించాలనే పన్నాగంతో పావులు కదుపుతోంది. దీనికోసం నిందితులకు టీడీపీ నేతలతో సంబంధాలు న్నట్లు చిత్రీకరించేలా విశ్వప్రయత్నాలు చేస్తోంది. దీని లో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమాను కేసులో ఇరికించేందుకు వైసీపీ కుట్రలు చేస్తోంది. కీలక ఎన్ని కల సమయంలో బోండా ఉమా ఎన్నికల ప్రచారాన్ని తప్పుడు కేసులతో అడ్డుకోవాలని చూస్తోంది. ఈ ప్రభుత్వ చర్యలను, కొందరు అధికారుల చట్ట వ్యతిరేక పోకడలను సహించే ప్రసక్తే లేదు. నేడు మళ్లీ స్పష్టంగా చెబుతున్నాం... అధికార పార్టీ ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనై బోండా ఉమాపై తప్పుడు కేసులు పెట్టినా, తప్పు చేసినా... జూన్ 4వ తేదీ తర్వాత ఏర్పడే కూటమి ప్రభుత్వంలో చాలా కఠినంగా శిక్షించబడతారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ప్రస్తుత తరుణంలో ఎన్నికల సంఘం కూడా అధికార దుర్వినియోగంపై దృష్టి పెట్టాలి. సీఎంకు భద్రతను కల్పించడంలో విఫలమైన అధికారులను విచారణా బాధ్యతల నుండి తప్పించి కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణతో వేరే అధికారులతో సమగ్ర విచారణ చేపట్టాలి." అని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# కుప్పం బాటలో నేడు యువనేత నారా లోకేష్ తరపున నామినేషన్

- టీడీపీ-జనసేన-బీజేపీ ముఖ్యనేతల చేతులమీదుగా 2సెట్ల నామినేషన్లు
- ఉదయం 9.30 గంటలకు సర్వమత ప్రార్థనలతో ప్రారంభం కానున్న ర్యాలీ

అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం తరహాలో మంగళగిరిలో యువనేత నారా లోకేష్ తరఫున స్థానిక నేతలే నామినేషన్ కార్యక్రమం చేపట్టనున్నారు. 5కోట్ల మంది రాష్ట్రప్రజల ఆశల వారధి, మంగళగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి, యువనేత లోకేష్ తరఫున వేలాది ప్రజల సమక్షంలో కూటమికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9.30 గంటలకు పాత మంగళగిరి సీతారామ కోవెల వద్ద సర్వమత ప్రార్థనలతో కూటమి కార్యకర్తలు, అభిమానుల నడుమ భారీ ర్యాలీగా కూటమినేతలు బయలుదేరతారు.

మంగళగిరి టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతల చేతుల మీదుగా మధ్యాహ్నం 2.34 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారు. లోకేష్ నామినేషన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేతలు విస్తృత ఏర్పాట్లు చేశారు. తొలుత మంగళగిరి శ్రీ సీతారామ కోవెలలో యువనేత నామినేషన్ పత్రాలతో కూటమినేతలు ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత ఆలయం వెలుపల సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం సీతారామ కోవెల నుంచి ప్రారంభం అయ్యే ర్యాలీ... మిద్దె సెంటర్, వైష్ణవి కల్యాణమండపం, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుంటుంది. కార్పొరేషన్ కార్యాలయంలో లోకేష్ తరపున కూటమి నేతలు 2 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో నియోజకవర్గం నలుమూలల నుంచి 10 వేల మందికి పైగా కార్యకర్తలు, అభిమానులు పాల్గొనే అవకాశముందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# జగన్ లా నీచరాజకీయాలు చేయడం మాకు చేతకాదు

- మంగళగిరి నియోజకవర్గ చేరికల సందర్భంగా నారా లోకేష్
- యువనేత లోకేష్ సమక్షంలో 220 మంది టీడీపీలో చేరిక





అమరావతి, చైతన్యరథం: మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దడానికి అందరూ కలిసిరావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపునకు భారీఎత్తున స్పందన లభిస్తోంది. ఉండవల్లిలోని నివాసంలో యువనేత లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన 220 మంది టీడీపీలో చేరారు. వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దుగ్గిరాల మాజీ ఎఎంసి చైర్మన్ కొండూరి ముత్తయ్య, ఆయన సతీమణి, శృంగారపురం సర్పంచ్ కొండూరు సంధ్యారాణి ఆధ్వర్యంలో 50 మంది, మంగళగిరి 27వవార్డుకు చెందిన ఎస్‌కె నాగూర్ వలి, ఎస్ కె హకీం అధ్వర్యంలో 50మంది మైనారిటీ సోదరులు,మాదిగాని గురునాథం ఆధ్వర్యంలో 100 మంది నేతలు, మంచికలపూడి నుంచి అద్దేపల్లి జయరాజు, పెరవలి గాంధీ, యార్లగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20మంది టీడీపీలో చేరారు.

మంగళగిరి నియోజకవర్గ దళితనేతల్లో కొండూరి ముత్తయ్య కీలకనేతగా ఉన్నారు. ముత్తయ్య రాకతో దుగ్గిరాల మండలంలో తెలుగుదేశం పార్టీకి అదనపు బలం చేకూరింది. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ కు శవరాజకీయలే తెలుసు. కోడికత్తి ఘటన తర్వాత సొంత బాబాయిని చంపి సానుభూతి పొందారు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. ఈ సాకుతో ఎవరినీ బలి ఇస్తారోనని అందరూ భయపడుతున్నారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి 53రోజులు జైలులో పెట్టినా ఒక్క హింసాత్మక ఘటన జరగలేదు. జగన్ మాదిరిగా నీచ రాజకీయాలు చేయడం మాకు చేతకాదని లోకేష్ పేర్కొన్నారు.



## యువనేత లోకేష్ సమక్షంలో
# టీడీపీలోకి వాలంటీర్లు!

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో తమ భవిష్యత్తు బాగుంటుందని నమ్మిన 9మంది మంగళగిరి నియోజకవర్గం వాలంటీర్లు యువనేత నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వాలంటీర్లకు యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ నాయకులు వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించి పార్టీ పనులకు ఉపయోగిస్తున్న తరుణంలో మంగళగిరి పట్టణపరిధిలోని వాలంటీర్లు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరడం విశేషం.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వాలంటీర్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని ఇప్పటికే స్పష్టంగా తెలియజేశామని అన్నారు. వాలంటీర్ల వేతనాలను రెట్టింపు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి భవిష్యత్తుకు తాము భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కేవలం పెన్షన్ల పంపిణీనే కాకుండా ఇతర సంక్షేమ పథకాలు కూడా రాబోయే రోజుల్లో వాలంటీర్ల ద్వారా అందజేస్తామని లోకేష్ చెప్పారు. వాలంటీర్లు మాట్లాడుతూ... ఉన్నత విద్యను అభ్యసించిన తమకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. టీడీపీలో చేరిన వారిలో మంగళగిరి నియోజకవర్గం వాలంటీర్లు గౌర్రెముచ్చు ఫ్రాన్సిస్, మల్లవరపు లక్ష్మీప్రియ, కోలా ప్రకాష్, పెనుమాక బాలశౌరి, ప్రదీప్, చిన్నపోతుల శ్రీకాంత్, కర్రి త్రివేణి, కన్నా నాగరాజు, కట్టా రమ్యకృష్ణ తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

## ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాల్లో

# వైసీపీకి భారీ షాక్

- రావి వెంకటరమణ నేతృత్వంలో భారీగా టీడీపీలోకి చేరికలు
- యువనేత నారా లోకేష్ సమక్షంలో 50మంది పార్టీలో చేరిక



అమరావతి, చైతన్యరథం: ప్రత్తిపాడు, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపికి భారీషాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఆధ్వర్యంలో 50 మంది ప్రస్తుత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే పార్టీ టీడీపీ అని అన్నారు. వారికి ఏ కష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని చూసుకుంటామని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా వందకోట్లకుపైగా అందించిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి 70లక్షల మంది పసుపుసైనికులే ఆస్తి అని, తెలుగుజాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా సుభిక్షంగా ఉండాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో పసుపుజెండా అంతా ఎగురవేసేందుకు కలసికట్టుగా కృషిచేయాలని కోరారు.

పార్టీలో చేరిన వారిలో ముప్పాళ్ల విశ్వేశ్వరరావు, గింజుపల్లి సుబ్బారావు, కమ్మా నాగమల్లేశ్వరరావు, మదమంచి శ్రీనివాసరావు, యలవర్తి నరసింహారావు, రావిపాటి కృష్ణప్రసాద్, కుర్రా శివనాగేశ్వరరావు, గుంటుపల్లి రవిబాబు, గురజవోలు పద్మావతి, ఘంటా కామేశ్వరరావు, వణుకూరు వీరారెడ్డి, పేరం శ్రీనివాసరావు, మొగిలి భరత్ కుమార్, కొమ్మినేని స్వామి, ఆరవపల్లి రాంబాబు, ఆరే నరేంద్ర, మద్దినేని శ్రీనివాసరావు, కంచర్ల కోటేశ్వరరావు, నల్లగొర్ల ఓబయ్య, పాటిబండ్ల రాంబాబు, పాగోలు శివకృష్ణ, వేముల శివపార్వతి, పురుషోత్తపట్నం గోకుల్ రావు, దాసరి కుమారస్వామి, అన్నవరపు కృష్ణచైతన్య, షేక్ సుభాని, షేక్ బాషా, షేక్ సూఫియా సుల్తాన్, కొండబోలు బ్రహ్మయ్య, షేక్ మక్బూల్, యామిని శ్రీహరి, ముక్కామల విజయబాబు, బన్నారావూరి శివరామకృష్ణ, షేక్ వాహిదుల్లా, షేక్ మౌలాలి, కంచర్ల మహేష్ పాల్, కటికల చంద్రకుమార్, జొన్నకూటి లక్ష్మీకాంత్, జాస్తి సాంబశివరావు, పిల్లి ప్రసాదరావు, మానుకొండ రవికాంత్, నాగళ్ల శ్రీనివాసరావు, గద్దె కిషోర్, గుండాల ప్రసాద్, సురభి దానయ్య, మోపర్తి శంకర్, రమావత్ హరినాయక్, సందేటి కొండలు, జంగా రాజేష్, కొత్తపల్లి దిలీప్, గూడూరి సాయికృష్ణ, యడ్లపల్లి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

# దుండగ చర్య!

**రాజధాని అమరావతి నమూనా ధ్వంసం**

**మండిపడుతున్న అమరావతి రైతులు**



తుళ్లూరు (చైతన్యరథం): రాజధాని అమరావతి నమూనా గ్యాలరీని దుండగులు ధ్వంసం చేశారు. గతంలో ఉద్దండరాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంలో నమూనా గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఇది ధ్వంసమైనట్లు స్థానిక రైతులు గుర్తించారు. అమరావతి ముఖచిత్రం, చారిత్రక ఘట్టాలు, మ్యాపులు, కట్టడాలకు సంబంధించిన నమూనాలు, విశేషాలను తెలిపే బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశానికి సరైన రక్షణ ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంగణానికి ఉన్న గేట్లనూ అక్రమార్కులు తొలగించి పక్కన పడేశారు. ప్రస్తుతం అక్కడ సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరు. రాజధాని ప్రాంతంలో ఇప్పటి వరకు రోడ్లను ధ్వంసం చేసి ఇసుక, కంకర, మట్టి, ఇనుము చోరీ చేసిన దుండగులు.. ఇప్పుడు శంకుస్థాపన ప్రాంతాన్ని ధ్వంసం చేయడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## లోకేష్ సమక్షంలో టీడీపీలోకి రాజంపేట కీలకనేత

***శరత్‌కుమార్ రాజు నేతృత్వంలో 40మంది చేరిక***

అమరావతి,చైతన్యరథం: రాజంపేటకు చెందిన సీనియర్ న్యాయవాది, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ కొండూరు శరత్‌కుమార్ రాజు తెలుగుదేశంపార్టీలో చేరారు. శరత్‌కుమార్ రాజుతో పాటు మరో 40మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఉండవల్లిలోని నివాసంలో యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం చంద్రబాబుతో మాత్రమని విశ్వసించి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో తటస్థులు టీడీపీలో చేరుతున్నట్లు చెప్పారు. 5కోట్లమంది రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని లోకేష్ పేర్కొన్నారు. చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి నేడు తెలుగుదేశంపార్టీలో చేరుతున్నట్లు శరత్‌కుమార్ రాజు చెప్పారు. రాజంపేటను ప్రత్యేక జిల్లా చేయాలని, క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలనే డిమాండ్లతో శరత్ కుమార్ రాజు గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటుకోసం రాజంపేటలో 25వేల మందితో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.





### పెమ్మసాని ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన కీలకనేతలు!





గుంటూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో పలువురు వైసీపీ ప్రముఖులు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారికి యువనేత నారా లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వైఎస్సార్ సిపి రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి నాగరాజు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్చార్జి కొలకలూరి కిరణ్, గుంటూరు 17వవార్డు బీసి నాయకుడు బండారు గోపీ యాదవ్, తెనాలి 31వవార్డు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు రేపూడి సురేష్ బాబు, 30వవార్డు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు రావూరి అంకమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నూతనంగా చేరిన నేతలు కృషిచేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని చెప్పారు.

చైతన్యరథం







నవ్యాంధ్రలో రామరాజ్యాన్ని స్థాపించుకుందామని పెడన, మచిలీపట్నం ప్రజాగళం వేదికలనుంచి చంద్రబాబు, పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 'సంపద చెట్లకు కాయదు.. సృష్టించాలి. అందుకు కష్టించాలి. అందుకు నేను సిద్ధం. రాష్ట్ర ప్రజలు నా సంకల్పానికి బలాన్నివ్వాలి' అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. 'కూటమి అధికారంలోకి వస్తుందని తెలిసేసరికి జగన్‌కు బీపీ పెరిగిపోతోంది. ఐదేళ్లలో పేదల కడుపులుకొట్టి.. ఇప్పుడు క్లాస్‌వార్ అంటూ కొత్త కబుర్లు చెప్తున్నాడు. రాష్ట్రాన్ని దగా చేసిన జగన్‌ను వదలొద్దు' అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కూటమిని నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించాలని నేతలిద్దరూ కోరారు.



## రాముడే.. ఆదర్శం

శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే ఎలాంటి కష్టాలనుంచైనా బయటపడొచ్చన్నది తెదేపా యువనేత నారా లోకేష్ మాట. శ్రీరామ నవమి సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లోని రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలకు హాజరయ్యారు లోకేష్. సీతారాములను దర్శించుకున్న యువనేత. కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. 'కష్టాలు దరిచేరినపుడు మనం ఎలా ఉండాలో రాములవారు చూపించారు. ఆ మహనీయుని వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే ఎలాంటి కష్టాలనుంచైనా బయటపడొచ్చని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రామరాజ్య స్థాపన జరిగి, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడి జీవితం నేటితరానికి ఆదర్శం కావాలని లోకేష్ ఆకాంక్షించారు.



## ఆరోగ్యసేవా మహాభాగ్యమే!






'ఆరోగ్యసేవా మహాభాగ్యమే'.. అంటున్నారు భువనమ్మ. ఎన్నికల తరుణంలో తెదేపా శ్రేణులను చైతన్యపర్చే అతిపెద్ద బాధ్యత తీసుకుని.. పార్టీ శ్రేణులను కలుస్తూ వస్తున్న భువనమ్మ.. ప్రయివేట్ సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు. 'నిజం గెలవాలి' అంటూ 9వేల కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణంతో పార్టీకి కొత్త ఉత్తేజాన్నిచ్చిన భువనమ్మ -బుధవారం ఓ చారిటీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇంటాస్ ఫౌండేషన్ విరాళంగా అందించిన కొత్త అంబులెన్స్‌ను ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి.

చైతన్యరథం

# గులకరాయితో జగన్ అభాసుపాలు

- తెదేపా నేత బోండాను ఇరికించేందుకు కుట్ర
- పోలీసుల అదుపులో అనుచరుడు దుర్గారావు
- బోండా పేరు చెప్పమంటూ పోలీసుల వత్తిడి
- మీడియాకు పొక్కకుండా పోలీస్ విచారణ గోప్యం
- దర్యాప్తు తీరుపై భగ్గుమన్న తెదేపా అధినేత చంద్రబాబు
- బీసీ యువతను ఇరికిస్తున్నారంటూ అచ్చెన్న ఆగ్రహం
- 'కోడికత్తి'లో దళితుడుని ఇరికించారని వ్యాఖ్య
- జగన్‌ది సానుభూతి డ్రామా అంటూ బోండా మండిపాటు
- సజ్జల వత్తిడితో కేసు రూటుమారుస్తున్నారని వ్యాఖ్య
- బోండాను టార్గెట్ చేయడంపై స్థానికుల ఆగ్రహం
- జగన్‌కు రాయి తగిలి ఐదు రోజులు పూర్తి
- దర్యాప్తులో పురోగతి లేదంటూ ఘాటు విమర్శలు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రిపై రాయి ఘటన రాజకీయ కుట్రగా మారుతోందా? సింపతీ డ్రామా వర్కౌట్ కాకపోవడంతో, విపక్షంపై కక్ష సాధింపు చర్యకు వైసీపీ తెరలేపిందా?. సంఘటన జరిగిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావును కేసులో ఇరికించటం ద్వారా విపక్షాన్ని ఇరుకున పెట్టేందుకు వైసీపీ కొత్త ఎత్తుగడకు కథ అల్లుతున్నట్టే కనిపి స్తోందన్న వాదన వినిపిస్తోంది. పార్టీ వ్యవహారాలను పోలీస్ వ్యవస్థతో చక్కబెట్టుకోవడం వైసీపీకి అలవాటైన పనే. అందులో భాగంగానే -సీఎం జగన్ వ్యూహం, వైసీపీ సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి వత్తిడి మేరకు పోలీస్ బాస్‌లు దర్యాప్తును 'కుట్ర కోణం' దిశగా తీసుకెళ్తున్నట్టు కనిపిస్తోంది.

**వైసీపీ కుట్ర చేస్తోందన్న చంద్రబాబు**

మరోపక్క, పాలకపక్ష వైఖరిని పసిగట్టిన టీడీపీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు దర్యాప్తు తీరుపై భగ్గుమన్నారు. 'నీచమైన డ్రామాలతో ఇప్పటికే అభాసుపాలైన పాలకపక్షం, ఓటమి భయంతో ఎన్నికల సమయంలో తమ నేతలపై కుట్రకు తెరలేపుతోందని ధ్వజమెత్తారు. విజయవాడకు చెందిన మాజీ ఎమ్మెల్యే బోండా ఉమాను కేసులో ఇరికించి విపక్షంపై పగ సాధించే ప్రయత్నంలో ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రాయి విసిరి ఐదు రోజులైనా దర్యాప్తు సమాచారాన్ని పోలీసులు రహస్యంగా ఉంచడంపైనా అనుమానాలు వ్యక్తం చేశారు. చిన్న గులక రాయిని కనుక్కోలేకపోయిన పోలీసులు.. అనుమానితుల ముద్రవేసి సామాన్యులనూ, విపక్ష సానుభూతిపరులను ఇబ్బందులు పెడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. 'తెదేపా నేతల ప్రోద్బలంతోనే దాడి జరిగిందని చెప్పించడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తోంది.పోలీసుశాఖతో ప్రభుత్వం తప్పులు చేయిస్తోంది. కొందరు అధికారుల చట్టవ్యతిరేక పోకడలకు పోతున్నారు. అదే కొనసాగిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శిక్ష తప్పదు' అని చంద్రబాబు హెచ్చరించడం వైసీపీ కుట్ర లోతులను తేటతెల్లం చేసేదే. అదే సమయంలో-సీఎంకు భద్రత కల్పించడంలో విఫలమైనవారిని కేసు విచారణ బాధ్యతల నుంచి తప్పించాలని, ఈసీ పర్యవేక్షణలోనే వేరే అధికారులతో సమగ్ర విచారణ చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

**ఈసారి బీసీలను ఇరికిస్తున్నారు: అచ్చెన్న**

ఇదే అంశంపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సైతం వైసీపీ వైఖరి, పోలీస్ దర్యాప్తు సాగుతోన్న తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'సానుభూతి కోసం ఆడిన గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డను బలిచ్చేందుకు సీఎం జగన్ కుట్ర చేస్తున్నాడు' అని దుయ్యబట్టారు. గతంలో కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డను ఐదేళ్లపాటు జైలు పాల్జేసిన జగన్, ఇప్పుడు బీసీ వర్గంపై పడ్డాడన్నారు. 'కోడికత్తి' డ్రామా సమయంలో అధికారంలోవున్న చంద్రబాబు బాధ్యత వహించాలని గత్తర చేసిన జగన్, ఇప్పుడు అధికారంలో ఉన్నందున బాధ్యతవహించాలిగా' అని ప్రశ్నించారు. విపక్షాన్ని ఇరుకున పెట్టేందుకు వైసీపీ పన్నుతోన్న కుట్రపై టీడీపీ సీనియర్లు, అధికార ప్రతినిధులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**పోలీసుల అదుపులోనే దుర్గారావు?**

ఇదిలావుంటే -నిన్నటి పరిణామాల్లో వడ్డెర కాలనీకి చెందిన సతీష్, అతని స్నేహితులను అనుమానితులుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు, నిన్నటి రాత్రి పరిణామాల్లో టీడీపీకి చెందిన దుర్గారావును అనుమానితుడిగా అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్న దుర్గారావును అదుపులోకి తీసుకోవడం సంచలనమే అవుతుంది. ఈ ఘటనతో-పోలీస్ దర్యాప్తుపై అనుమానాల నీలినీడలు కమ్ముకుంటున్నాయి. వైసీపీ కోర్ కమిటీ వత్తిళ్లకు తలొగ్గిన పోలీస్ బాస్‌లు-టీడీపీ మాజీ మంత్రి,పొలిట్ బ్యూరో సభ్యుడు, విజయవాడ సెంట్రల్‌సెగ్మెంట్‌అభ్యర్థి బోండాను టార్గెట్ చేయడానికే దుర్గారావును అదుపులోకి తీసుకున్నారన్న చర్చ నడుస్తోంది.దుర్గారావుతో బోండా పేరు చెప్పించి, ఆయనను అరెస్ట్ చేయడం ద్వారా టీడీపీని ఇరుకున పెట్టాలన్న వైసీపీ కుట్రనే పోలీస్ బాస్‌లు అమలు చేస్తున్నారన్నది బయట సాగుతోన్న చర్చ.

**కుట్రలో ఇరికిస్తే సహించేది లేదు**

రాయి డ్రామాతో సింపతీ రాలేదని తెలిసీ.. నేరాన్ని టీడీపీపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ బోండా ఉమ రాజకీయ సన్నిహితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి సెంట్రల్ సెగ్మెంట్‌కు వచ్చినపుడే.. ఇలాంటి దుర్మార్గమేదో జరుపుతాడని ప్రజలే ఊహించారన్నారు. అదే జరుగుతోందని, పార్టీ ఆఫీసులో ఉండగా వేముల దుర్గారావు పోలీసులు పట్టుకెళ్లడం కుట్రకు సంకేతమేనన్నారు. పార్టీ కార్యక్రమాలను దుర్గారావు నిత్యం ఫోన్‌ద్వారా బోండాకు చెబుతారని, ఆ కాల్ లిస్టునే తప్పుడు ఆధారాలుగా పోలీసులు చూపించే ప్రమాదం లేకపోలేదనీ అంటున్నారు. వైసీపీ సకల శాఖా సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెరవెనుక నుంచి నడిపిస్తున్న కుట్రేనన్న ఆగ్రహం బోండా అనుయాయులు, సానుభూతిపరుల నుంచి వ్యక్తమవుతోంది. మరోపక్క -ఇప్పటికే బోండా ఉమా ఇంటిపైన, స్థానిక పార్టీ కార్యాలయంపైనా పోలీస్ నిఘా నడుస్తోందన్నది విశ్వసనీయ సమాచారం.

**ఐదు రోజులైనా రాయి దొరకలేదు**

ఇదిలావుంటే, సీఎం జగన్‌పై పడిన రాయి ఇంతవరకూ పోలీసులకు చిక్కలేదు. నాలుగు రోజులవుతున్నా, గాయపర్చిన పనిముట్టుని పట్టుకోకుండానే దర్యాప్తును భిన్న కోణాల్లోకి తీసుకెళ్తున్న పోలీస్ వ్యవహారంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. సంచలనం సృష్టించిన కేసుగా రికార్డుల్లో నమోదు చేసినా -దర్యాప్తు సమాచారాన్ని రహస్యంగ ఉంచడం పట్ల పోలీస్ బాస్‌లపై అనుమానాలు ముసురుతున్నాయి. ఆదినుంచీ వైకాపాకు కొమ్ముకాస్తున్న పోలీస్ బాస్‌లు.. విపక్షాన్ని ఇరికించాలన్న వైసీపీ ఆదేశాలనే అనుసరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. దర్యాప్తులో ఇంతవరకూ సాధించిన ప్రగతిని మీడియాకు కూడా చెప్పకపోవడంతో.. పోలీస్ వైఖరిపై అనుమానాలు బలపడుతున్నాయి. రేపో, ఎల్లుండో మీడియా ముందుకు పోలీసులు 'కొత్త కథ'తో రావొచ్చని.. మీడియాలోని సీనియర్ల మధ్య చర్చ సాగుతోంది.

# 'గుంటూరు తూర్పు'న వైసీపీకి భారీ షాక్!

## మాజీ ఎమ్మెల్యే సుభాని సహా 500మంది టీడీపీలోకి.. ◆యువనేత నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిక



అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణానికి అందరూ కలసి రావాలన్న చంద్రబాబు పిలుపునకు అనూహ్య స్పందన లభిస్తోంది. గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నజీర్, సిమ్స్ అధినేత భీమనాథం భరత్‌రెడ్డి నేతృత్వాన గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ నంబూరు సుభాని, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, వైసీపీ కార్పొరేటర్లు షేక్ మీరావలి, చిష్టీభాష,వేముల జ్యోతి, మాజీ కార్పొరేటర్లు కుర్రా రవి, లాయర్ బుజ్జి, అబ్దుల్ కలామ్, అబ్రహంలతోపాటు 500మంది పార్టీలో చేరారు. వీరందరికీ ఉండవల్లి నివాసంలో యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంపై నమ్మకముంచి రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీలోకి వచ్చే వారందరికీ తెలుగుదేశం ద్వారాలు తెరిచే ఉంటాయన్నారు. కొత్తగా చేరిన నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరి సేవలను వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. 'ముస్లిం సోదరులు ఎటువంటి అపోహలకు గురికావద్దు. వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం' అని లోకేష్ భరోసా ఇచ్చారు.గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి 22మంది ఎంపీలనిస్తే, ఏనాడూ వారు పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ -జనసేన - బిజెపి పొత్తు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాక బీజేపీ సహకారంతో కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో సిద్దార్థ (బాజీ), మారెడ్డి నరసారెడ్డి, మారెడ్డి కుశల్ కుమార్ రెడ్డి, రమణకుమార్, మజ్జిగ సందీప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, గుంటకల శ్రీనివాస్, డి.అంజి, భీమనాథం రామకృష్ణారెడ్డి, భీమనాథం వేణుగోపాల్ రెడ్డి, కంజుల శివారెడ్డి, కంజుల గంగాధర్ రెడ్డి, కంజుల కిషోర్ రెడ్డి, కంజుల భాస్కర్ రెడ్డి, కంజుల వెంకట్ రెడ్డి, సన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, తుమ్మల కోటిరెడ్డి, వసంతరావు యాదవ్, కాకుమాను గోపీనాథ్, షేక్ రహీమ్ తదితరులున్నారు.



# నేటి నుంచే రాష్ట్రంలో నామినేషన్ల పర్వం

- నామినేషన్ దాఖలు 25 వరకు
- 26న పరిశీలన
- ఉపసంహరణకు ఆఖరు తేదీ 29
- తొలిరోజే నారా లోకేష్ నామినేషన్
- 19న చంద్రబాబు, బాలకృష్ణ
- 22న అచ్చెన్నాయుడు, 23న వంగలపూడి అనిత నామినేషన్
- అన్ని రకాల సర్వేలు బంద్

అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నేటి నుండే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈరోజే నాలుగో దశ పోలింగ్‌కు సంబంధించి ఏపీలో అసెంబ్లీతోపాటు తెలంగాణాతో కలిపి పది రాష్ట్రాల్లో 96 లోక్‌సభ నియోజకవర్గాలకు ఉదయం 9గంటలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అప్పటి నుండి 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. మే 13వ తేదీన ఓటింగ్ జరుగుతుంది. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. కాగా ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్డీయే కూటమిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. టీడీపీ 144 అసెంబ్లీ సీట్లు, 17 లోక్ సభ సీట్లలో పోటీ చేస్తోంది. కాగా జనసేన 21 అసెంబ్లీ సీట్లు, రెండు పార్లమెంట్ స్థానాల్లో, బీజేపీ 10 అసెంబ్లీ సీట్లు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి.

### తొలిరోజే నారా లోకేష్...
### 19న చంద్రబాబు, బాలకృష్ణ నామినేషన్

కాగా నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయిన రోజే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుండి నామినేషన్ వేయనున్నారు. ఇక టీడీపీ సీనియర్ నేతల గంటా శ్రీనివాసరావు భీమిలి నుండి, బీజేపీ నేత సుజానా చౌదరి విజయవాడ వెస్ట్ నుండి ఇదే రోజు నామినేషన్లు వేయనున్నారు. ఇక టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఈనెల 19వ తేదీన నామినేషన్ వేయనున్నారు. ఇక 19వ తేదీన టీడీపీ సీనియర్ నేతలు చింతకాయల అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్), జీవీ ఆంజినేయులు(వినుకొండ), డొల శ్రీ బాల వీరాంజినేయస్వామి(కొండెపి) నామినేషన్లు సమర్పించనున్నారు. టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు టెక్కలి నుండి ఈనెల 22వ తేదీన నామినేషన్ వేయనున్నారు. అదే రోజున రాయదుర్గం నుండి కాల్వశ్రీనివాసులు, సత్తెనపల్లి నుండి కన్నా లక్ష్మీనారాయణ, పెద్దాపురం నుండి నిమ్మకాయల చినరాజప్ప కూడా నామినేషన్లు సమర్పించనున్నారు. ఇక ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా పులివెందుల నుండి ఈనెల 22వ తేదీనే నామినేషన్ వేయనున్నారు. పాయకరావుపేట నుండి తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత,చిలుకలూరిపేట నుండి పత్తిపాటి పుల్లారావు ఈనెల 23వ తేదీన నామినేషన్ వేయనున్నారు.




### సర్వేలు బంద్

నోటిఫికేషన్ విడుదల తర్వాత ఎటువంటి ఎన్నికల సర్వేలను ప్రకటించకూడదు. గురువారం నుండి జాతీయ స్థాయిలోగానీ, రాష్ట్ర స్థాయిలో గానీ ఏపీ ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఏ వ్యక్తి, ఏ సంస్థ కూడా సర్వేలను వెల్లడించకూడదు. ప్రీ పోల్ సర్వే గానీ, ఒపినియల్ పోల్ సర్వే కానీ, అంశాల వారీగా సర్వేలు గానీ ఎవ్వరూ ప్రకటించకూడదు. దేశవ్యాప్తంగా చివరి దశ పోలింగ్ జరిగే జూన్ 1న సాయంత్రం ఆరు గంటల తర్వాత ఎగ్జిట్ పోల్ వెల్లడించడానికి ఎన్నికల సంఘం అనుమతినిచ్చింది.

### అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నామినేషన్ల వేయడంలోనూ, ఆ తర్వాత ప్రచార సమయంలోనూ అభ్యర్థులు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. అభ్యర్థులు నామినేషన్లకు 13 రకాల డాక్యుమెంట్లు తీసుకురావాల్సి ఉంటుంది. అన్ని సక్రమంగా ఉంటనే నామినేషన్‌కు అనుమతిస్తారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో కలిపి ఐదుగురు వ్యక్తులకు మాత్రమే రిటర్నింగ్ ఆఫీసర్ గదిలోకి అనుమతిస్తారు. ఒక్కో అభ్యర్థి అత్యధికంగా నాలుగు సెట్ల నామినేషన్లను సమర్పించవచ్చు. ప్రభుత్వ సెలవు దినాల్లో నామినేషన్లు వేయడానికి అవకాశం ఉండదు. మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల లోపు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి రెండు కంటే ఎక్కువ నియోజకవర్గాల నుండి నామినేషన్లు వేయడానికి అనుమతి లేదు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గరి నుండి ఖర్చు అతని ఖాతాలో లెక్కిస్తారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను కూడా అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా లెక్కిస్తారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి అయితే గరిష్ఠంగా 40 లక్షలు, పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థయితే గరిష్ఠంగా 95 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయవచ్చు

18 నుండి నామినేషన్ల స్వీకరణ
25న స్వీకరణకు ఆఖరు తేదీ
26న నామినేషన్ల పరిశీలన
29న ఉపసంహరణకు ఆఖరు తేదీ
మే 13న పోలింగ్
జూన్ 4న ఫలితాలు

---

# సివిల్స్-23లో ఎంపికైన తెలుగు అభ్యర్థులకు చంద్రబాబు శుభాకాంక్షలు


N Chandrababu Naidu @ncbn · 8h
సివిల్స్-23 తుది ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన 40 మంది అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. వీరిలో ఉత్తమ ర్యాంకులు సాధించి దేశంలో తెలుగువారి సత్తాను చాటిన దోనూరు అనన్యరెడ్డి, నందాల సాయికిరణ్, కేఎన్ చందన జాహ్నవి, మెరుగు కౌశిక్, మాజీ కానిస్టేబుల్ మూలగాని ఉదయ్... Show more

అమరావతి, చైతన్యరథం: సివిల్స్-23 తుది ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన 40 మంది అభ్యర్థులకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో ఉత్తమ ర్యాంకులు సాధించి దేశంలో తెలుగువారి సత్తాను చాటిన దోనూరు అనన్యరెడ్డి, నందాల సాయికిరణ్, కేఎన్ చందన జాహ్నవి, మెరుగు కౌశిక్, మాజీ కానిస్టేబుల్ మూలగాని ఉదయ్ కృష్ణారెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూషలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంతో పట్టుదలతో వారి ఆశయాలను నెరవేర్చుకున్న వీరంతా ప్రజలకు అండగా నిలిచి నిస్వార్థ సేవలను అందిస్తూ... వారి పదవులకు వన్నె తెస్తారని చంద్రబాబు ఆకాంక్షించారు.

# బోండా ఉమాపై తప్పుడు కేసు బనాయించకుండా చూడాలి

- తప్పకుండా గెలుస్తాడని తెలిసే అతనిపై జగన్ ముఠా రాజకీయ కుట్ర
- వైసీపీ అభ్యర్థికి మేలు చేసేందుకు బోండా ఉమాపై తప్పుడ కేసుకు విజయవాడ సీపీ ప్రయత్నం
- అధికార పార్టీ అభ్యర్థికి అనుకూలంగా దర్యాప్తు చేస్తున్న సీపీ కాంతి రాణా టాటా
- ఎన్నికల నోటిఫికేషన్ తేదీకి ముందు తప్పుడు కేసులు పెట్టి దుర్మార్గపు అరెస్టులు చేయకుండా పోలీసులను ఆదేశించాలి
- ఈసీ, డీజీపీ, సీఈవోకి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖలు



అమరావతి, చైతన్యరథం: బోండా ఉమామహేశ్వరరావుపై అక్రమ కేసు పెట్టకుండా విజయవాడ పోలీసు కమిషనర్‌ను ఆదేశించాలని ఢిల్లీలోని భారత ఎన్నికల కమిషన్‌కు, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ లోని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు, రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య లేఖలు రాశారు. బోండా ఉమాకు సీఎంపై పడిన రాయి ఘటనకు సంబంధం లేకపోయినా..తప్పుడు కేసు బనాయించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారని లేఖలో వర్ల పేర్కొన్నారు. "సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడికి విజయవాడ సెంట్రల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోండా ఉమాకు ఎటువంటి సంబంధం లేదు. కానీ కావాలనే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక రోజు ముందు అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండానే బోండా ఉమాను అరెస్టు చేస్తారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. డబ్బు ఇస్తామని హామీ ఇచ్చి రోడ్ షోకు హాజరుకావాలని వైఎస్‌ఆర్‌సీపీ నేతలు కోరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను మీడియా స్వయంగా నివేదించింది. కానీ కొంతమంది కళంకిత పోలీసులు దాడి చేయని వ్యక్తులను ఇరికించేందుకు కుట్రపన్నారు. అసలు ఏ సంబంధం లేని బోండా ఉమాను ఇరికించేందుకు విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా.. అధికార వైసీపీతో కుమ్మక్కయి బహిరంగంగా కక్ష సాధిస్తున్నారు. ముఖ్యమంత్రి భద్రతా ఏర్పాట్లలో సీపీ కాంతి రాణా వైఫల్యం చెందారు. దానిని కప్పిపుచ్చుకునేందుకే అధికార పార్టీ అభ్యర్థి ఒత్తిడితో బోండా ఉమాను అరెస్ట్ చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. మీడియాను మరియు ప్రతిపక్ష పార్టీలను బహిరంగంగా నిందిస్తూ సీఈవోకు వినతిపత్రం సమర్పించడం ద్వారా అఖిల భారత అధికారుల నియమనిబంధనలను సీపీ కాంతి రాణా ధిక్కరించారు. ఇప్పటికే విజయవాడ పోలీసు కమిషనర్‌గా కాంతి రాణాను తప్పించాలని పలుమార్లు మేము కోరాం. ఇప్పుడు సహజ న్యాయ ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల నోటిఫికేషన్ తేదీకి ముందు తప్పుడు కేసులు పెట్టి దుర్మార్గపు అరెస్టులు చేయకుండా ఉండే విధంగా పోలీసులను ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు, ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం" అని లేఖలో వర్ల రామయ్య తెలియజేశారు. ఇదే విషయంపై బుధవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనాకు, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి వాట్సాప్ ద్వారా వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తారంటూ వైసీపీ ఫేక్ ప్రచారం

- టీడీపీ ఎన్డీయే ఉన్నప్పటికీ మైనార్టీలకు పూర్తి రక్షణ
- అసత్యపు ప్రచారాలతో ముస్లింలను రెచ్చగొడుతున్న వైసీపీ
- వైసీపీ కుట్రలను మైనార్టీలు అడ్డుకుంటారు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి,చైతన్యరథం: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఎత్తేస్తారంటూ వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందని, వీటిని ముస్లింలు అసలు నమ్మరని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫి పేర్కొన్నారు. ఓడిపోతున్నామనే భయంతోనే వైసీపీ అసత్య ప్రచారాలకు తెరలేపి ముస్లింలను రెచ్చగొట్టాలని చూస్తోందని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "టీడీపీ బీజేపీతో మొదటిసారి పొత్తు పెట్టుకోలేదు, గతంలో అనేకసార్లు పొత్తులో ఉన్నా ముస్లింలకు ఎలాంటి నష్టం జరగలేదు. బీజేపీని విమర్శించే ధైర్యం,సాహసం జగన్‌కు ఉన్నాయా? ముస్లింలపైన అనేక దాడులు, దౌర్జన్యాలు, మానభంగాలు,ఆస్తి నష్టాలు చేసిన వైసీపీకి ముస్లింల ఓట్లు అడిగే హక్కు లేదు. ఎమ్మెల్యే, సీఐ, హెడ్ కానిస్టేబుల్ వేధింపులు తాళలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం వాస్తవం కాదా?ముస్లింలకు ఇచ్చే నాలుగు శాతం రిజర్వేషన్ ఎత్తేస్తారని అబద్ధపు ప్రచారం చేయిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే చర్చిలపై, మసీదులపై దాడులు జరుగుతాయని, మైనార్టీలకు రక్షణ ఉండదని ఫేక్ వీడియోలతో ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే, రాజధాని నిర్మాణం జరుగుతుంది, అందరితోపాటు ముస్లింలకు మేలు జరుగుతుంది. రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, దుల్హన్ పథకం, విదేశీ విద్య, దుకాన్-మకాన్ లాంటి పథకాలు తిరిగి అమలౌతాయి. ఎన్నికల సంగ్రామంలో వైసీపీ బాగా వెనుకబడిపోయింది. ఓటమి తప్పదని గ్రహించింది. ముస్లింలను మభ్యపెట్టడానికి, భయపెట్టడానికి నానా ప్రయత్నాలు చేస్తోంది. టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతో క్రిష్టియన్లకు, ముస్లింలకు నష్టం జరుగబోతోందని దుష్ప్రచారం చేస్తున్నారు. 2014-19లో టీడీపీ బీజేపీతో పొత్తులో ఉంది. మేం కేంద్రంలో ఎన్డీయేలో ఇద్దరు మంత్రులను తీసుకున్నాం. రాష్ట్రంలో రెండు మంత్రి పదవులు బీజేపీకి ఇచ్చాం. ముస్లింలపైగానీ, క్రిష్టియన్లపైగానీ ఏమైనా దాడులు జరిగాయా అనేది చెప్పాలి. ఏదైనా మసీదుకి, చర్చికి నష్టం జరిగిందా? తెలపాలి. ఎవరిపైనైనా అత్యాచారాలు జరిగాయా? ఈ విషయాలను మైనార్టీలు గ్రహించాలి. రాష్ట్ర మైనార్టీలను బెదిరించి, మభ్యపెట్టి వారి ఓట్లను కొల్లగొట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోంది. కేంద్రంలో ఎన్డీఏ తెచ్చిన 18 బిల్లులకు జగన్ చర్చ లేకుండా ఆమోదం తెలిపిన మాట వాస్తవం కాదా? రాజ్యసభలో జగన్ సపోర్టు చేయకుండా ఉండివుంటే ఆ బిల్లులు పాస్ అయ్యేవి కావు. సీఏఏ కారణంగా ముస్లింలకు భారత దేశంలో పౌరసత్వం ఉండదని ప్రచారం చేస్తున్నది వాస్తవం కాదా? అని సయ్యద్ రఫీ ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# క్యాబినెట్‌కు ముందే నియామకాలు

అమరావతి, చైతన్యరథం: కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి కీలక నోటీసులు వచ్చాయి. దాని ప్రకారం వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బడిముబ్బడిగా ఉన్న ప్రభుత్వ సలహాదారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కిందకే వస్తారని, వాళ్లకు కూడా ఎన్నికల నియమావళి వర్తిస్తుందని, వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడటానికి వీల్లేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ 60మంది జంబో టీంగావున్న ప్రభుత్వ సలహాదారుల వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నార.

- ఐదేళ్లు సర్కారును నడిపింది సలహాదారులే
- నామ్ కే వాస్తిగా మంత్రులు, ముఖ్యమంత్రి జగన్
- 60మంది జంబో టీంలో అంతా అనుంగులే..
- సాక్షి ఉద్యోగులు, జగన్‌రెడ్డి సామాజిక వర్గమే
- ఒక్కో అడ్వైజర్‌పై నెలకు 30 లక్షలు ఖర్చు
- విపక్షాలపై విమర్శలు గుప్పించడమే వాళ్ల పని
- వాళ్లతో ప్రభుత్వానికి, ప్రజలకు ప్రయోజనం శూన్యం
- ప్రభుత్వ సలహాదారు వ్యవస్థపై తెదేపా ఆగ్రహం
- మీడియా సమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నీలాయపాలెం
- అడ్వైజర్లకు కేంద్ర ఎన్నికల సంఘం ముకుతాడు



### అసలు ఎవరు ఈ సలహాదారులు?

ఏపీలో అసలు సలహాదారులు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? ఎవరు అప్పాయింట్ చేశారు? ప్రభుత్వాన్ని, ప్రజలను వీళ్ళు ఉద్ధరించిందేమి? అన్న దంతా మిధ్యేనని నీలాయపాలెం విజయకుమార్ వ్యాఖ్యానించారు. ఐదేళ్లుగా చక్రం తిప్పిన వీళ్లను కేంద్ర ఎన్నికల సంఘం ఆలస్యంగానైనా కట్టడి చేస్తుందని, పార్టీకి సేవచేస్తూ ప్రభుత్వ సొమ్మును లక్షల్లో దిగమింగుతున్న వీరు ప్రజలకు ఎవరో కూడా తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జంబో సలహాదారులతో జగన్‌రెడ్డి పాలన

2019 మే 31న జగన్ ప్రమాణ స్వీకారం తరువాత కేవలం ఆరు నెల్లల్లో 37మంది సలహాదారుల నియమించుకున్నారు. ఆ తరువాత తీసుకున్న సలహా దారులు మొత్తం 55 మంది... ప్రస్తుతం ఉన్న సలహాదారులు 40. జీవోలకు తాళం వేయడంతో ఎంత మంది ఉన్నారో క్లారిటీ లేదు. మంత్రుల తోపాటు అడ్డదారిలో వచ్చిన వారు మంత్రులకంటే ఎక్కువ అధికారం చెలాయించారు. 69 మందికి ఏపీ క్యాబినేట్ స్టేటస్ కల్పించి హంగులు హంగామాలతో దోచి పెట్టారు. 1980 అంజయ్య హయాంలో 64 మందికి మంత్రి పదవులు ఇచ్చింది నేడు గుర్తు కొస్తుంది. జగన్‌రెడ్డి జంబోవర్గం నాటి అంజయ్య మంత్రి వర్గాన్ని దాటిపోయిందని ఎద్దేవా చేశారు. సలహాదారుల వ్యవస్థతో మంత్రులంతా నామకేవాస్తిగా తయారయ్యారన్నారు. ఐదేండ్లు ప్రభుత్వాన్ని నడి పింది సలహాదారులేనని, వీళ్లంతా సాక్షిలో పనిచేసిన 'వైసీపీ ప్రైవేట్ టీమ్' అన్నారు. కేబినెట్ ఏర్పాటుకు ముందే ఆరుగురు సలహాదారులను నియమించారని అంటూ, 2019లో మే1, జూన్ 8న మరో ఇద్దరు సలహాదారులు సజ్జల, జీవీడీ కృష్ణమోహన్‌లను నియమించుకున్నారన్నారు.

### సలహాదారులకున్న అర్హతలేంటి?

మొదటి ఆరు నెలల్లో నియమితులైన 37మంది సలహాదారులు వైసీపీ చేత, వైసీపీ కొరకు, వైసీపీ వద్ద పనిచేసిన సాక్షి గ్యాంగేనని నీలాయపాలెం స్పష్టం చేశారు. మిగిలినవాళ్లంతా జగన్ బంధువర్గం, వైఎస్సా ర్ వర్గం, తెదేపాకు వ్యతిరేకంగా పనిచేసిన ఐఏఎస్‌ల వర్గమేనన్నారు. చేసిన అప్పులు, చేస్తున్న అప్పుల కోసం రిటైర్డ్ బ్యాంకు అధికారులనూ సలహాదారుల గా నియమించేశారని, సలహాదారుల వ్యవస్థలో 23 మంది రెడ్డి సామాజిక వర్గీయులేనని స్పష్టం చేశారు.

### అసలు సలహాదారులు ఏంచేస్తారు?

ప్రభుత్వ సలహాదారులు అధికారికంగా ఏమీ చేయరని, అనధికారికంగా అన్నీ చేస్తారని నీలాయ పాలెం ఎద్దేవా చేశారు. అలాంటి ఒక్కొక్క సలహా దారుడిపై దాదాపుగా 30 లక్షలు వెచ్చించిన ఘనత వైసీపీదేనన్నారు. నియామక నిబంధనల ప్రాతిపదిక ఏమీలేకుండా, ముఖ్యమంత్రికి కావాల్సిన వాళ్లను అడ్వైజర్ చేసేయడం పరిపాటి అయ్యిందని, ఇంత మంది అడ్వైజర్స్‌ని పెట్టుకోవచ్చని దేశంలో ఏ ముఖ్య మంత్రికీ తెలీదని ఎద్దేవా చేస్తూ.. ప్రజల సొమ్ము, ప్రభుత్వ సొమ్ము దిగమింగుతూ జగన్‌కు తొత్తులుగా వ్యవహరించడమే వీరి పని అని దుయ్యబట్టారు.

## వీళ్లూ.. జగన్ పాదసేవకులు!

### 1. సకల శాఖా మంత్రిగా సజ్జల

ప్రభుత్వ పాలనలో కాళ్లూ వేళ్లూ అన్నీ పెట్టిన వ్యక్తి సజ్జల రామకృష్ణారెడ్డి. ప్రభుత్వంతో వ్యవహారాలు నడిపే కంపెనీలను గమనించి డబ్బు పిండటమే ఈయన పని. ఈయన పబ్లిక్ అఫైర్స్ అడ్వైజర్‌గా జీఓ నెంబర్ 1341 ప్రకారం 2019 జూన్ 18న నియమితులయ్యారు. అంతకుముందు సాక్షి పత్రికలో ఎగ్జిక్యూటివ్ ఎడిటం. ప్రభుత్వ నిర్వహణలో ఈయన పాత్ర గురించి కొత్తగా చెప్పక్కరలేదు. ప్రభుత్వమంతా తానేనన్నట్టు వ్యవహరిస్తాడు. వైసీపీకి సర్వాంతర్యామి. ప్రభుత్వం నుంచి జీతం తీసుకునే వైసీపీ తొత్తు. ఒక ప్రభుత్వ ఉద్యోగికి వర్తించే రూల్స్ రెగ్యులేషన్స్‌కు ఈయన అతీతుడు. విపక్షాలను తిట్టిపోయడమే ఈయన నిర్వర్తించే విధి.

### 2. మాజీ ఐఏఎస్ అజేయ కల్లం రెడ్డి

**-ముఖ్యమంత్రి సలహాదారు**

2019 మే 31న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన 5వ రోజే జీవో నెంబర్ 1219 ద్వారా సీఎం సలహాదారుగా అజేయ కల్లం నియమితులయ్యారు. అంతకు ముందు ఏపీ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు. చీఫ్ సెక్రెటరీ బాధ్యత నిర్వర్తించిన వ్యక్తి రిటైరవ్వగానే వేరే ప్రభుత్వంలో సలహాదారులుగా చేరిపోవచ్చా? ఆ ప్రశ్నకు ఎందుకు వైకాపా పార్టీ సమాధానం ఇవ్వలేదు. వైసీపీ దురాగాతాల్లో చక్రం తిప్పిన వ్యక్తుల్లో ఈయనా ముఖ్యలే. ఈయన పేరు చెప్పగానే వివేకా అనే పేరు కూడా గుర్తుకు రావడం యాధృచ్ఛికం కాదు.

### 3. మాజీ ఐపీఎస్ శామ్యూల్

క్యాబినెట్ ఏర్పడిన 14 రోజులకి ముఖ్యమంత్రి సలహాదారుగా నియమించబడ్డారు. సోలార్ పాలసీలు మొదలుకొని చాలా విషయాల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెగ తిట్టేవారు. సలహాదారులుగా చేరి ప్రజా ప్రయోజనాలను మరిచి ప్రతిపక్షాలని తిట్టే పని పెట్టుకున్నారు. సోలార్ ఒప్పందాల్లో తెలుగుదేశం అవినీతి చేసేసిందని పత్రికా సమావేశాలు పెట్టి మరీ విమర్శలు చేశారు. ఒప్పందాలను తిరగరాసి తెలుగుదేశం ఇచ్చిన దానికంటే ఎక్కువ రాయితీలకు ఇచ్చి.. లక్షా ఇరవై వేల ఎకరాలను ఇండోసోల్, అరబిందోలాంటి కంపెనీలకు దారాదత్తం చేసిన ప్రక్రియలో కీలక పాత్రధారి.

### 4. జివిడికృష్ణమోహన్

**-కమ్యూనికేషన్ సలహాదారు**

క్యాబినెట్ ఏర్పడడానికి ఒక రోజు ముందే జీవో నెంబర్ ఆర్‌టి 1226తో 2019 జూన్ 7న కమ్యూనికేషన్ సలహాదారుగా నియమితులయ్యారు. సాక్షి పత్రికలోలో ఎడిటర్ స్థాయిలో ఉండేవారు. సాక్షి పత్రిక నుంచి వచ్చి ప్రభుత్వంలో కమ్యూనికేషన్ సలహాదారు అయిపోయ్యారు. క్యాబినెట్ ఏర్పడక ముందే సలహాదారుగా చేరిన ఘనత ఈయనదే.

### 5. డా.రామచంద్రమూర్తి కొండుబట్ల

ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర నెలల తర్వాత జీవో నెంబర్ ఆర్‌టి 2285ను అనుసరించి ఈయన ప్రభుత్వ సలహాదారుడిగా చేశారు. 2019 అక్టోబర్ 15 వరకు ఈయన సాక్షి పత్రికకు చీఫ్ ఎడిటర్‌గా పనిచేశారు. తెలంగాణవాదిగా అప్పట్లో ఆంధ్రను వేరే ఛానళ్లలో పలురకాల వ్యంగ్య వ్యాఖ్యలు చేసిన ఈయన వైసీపీ అధికారం వచ్చాక ఆంధ్ర ప్రభుత్వంలో సలహాదారుగా చేరడం విడ్డూరం. ఆంధ్ర బాగు కోసం ఏమి సలహాలిచ్చారో... దేవుడికే ఎరుక!

### 6. దేవులపల్లి అమర్

వైకాపా అధికారానికి వచ్చిన సరిగ్గా నాలుగు నెలలకి జీవో నెంబర్ ఆర్‌టి 2165ను తీసుకు వచ్చి 04.10.2019న దేవులపల్లి అమర్‌ను ప్రభుత్వ సలహాదారుడిగా నియమింపబడ్డారు. ఈయన సాక్షి టీవీలో దాదాపు సాక్షి ఛానల్ పెట్టినప్పటి నుండీ హోస్ట్‌గా సాయంత్రం సాక్షి టీవీలో చర్చా వేదికలు నిర్వహించే వారు. ఈయన సలహాదారుడి బాధ్యలు చేపట్టి ప్రభుత్వానికి ఎటువంటి సలహాలిచ్చారో ఆయనకే తెలియాలి.

### 7. తుమ్మలలోకేశ్వర్ రెడ్డి

వైసీపీ అధికారానికి వచ్చిన మూడు నెలల్లో జీవో నెంబర్ ఆర్‌టి 2036ను ప్రవేశ పెట్టి 16.09.2019న తుమ్మల లోకేశ్వర్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా తీసుకున్నారు. జగన్‌కు ఈయన బంధువు. ఈయన అప్పట్లో ఉత్తి పుణ్యానికి ఏవీ లేకుండానే తెలుగు దేశం మీద డేటాచోరీ జరిగి పోయిందని అభాండాలు వేస్తూ కేసు పెట్టిన వ్యక్తి. అందుకే ఈయనకు "టెక్నికల్ ప్రాజెక్టుల సలహాదారుడు"గా పదవిచ్చారు.

### 8. కృష్ణ జీవీ గిరి

**- ఆర్థిక సలహాదారుడు**

ఆర్టీ నెంబర్ 78.. 20.09.2019న ప్రభుత్వం వచ్చిన నెలన్నరలోనే నియమితులైన ఈయన రాజశేఖర్ రెడ్డికి అత్యంత ప్రీతిపాత్రులైన ఆడిటర్ సోమయాజులు కొడుకు. ఈయన సలహాదారుగా బాధ్యలు చేపట్టి.. పత్రికా సమావేశాలు పెట్టి ప్రతిపక్షాలు ఆర్థికపరంగా లేవనెత్తిన అప్పులు, ఆర్థిక తప్పులకు ప్రతి విమర్శలు చేస్తూ కౌంటర్‌లు ఇస్తుంటారు. అప్పులు ఎలా తేవాలి, కర్పొరేషన్ నుంచి బాండ్లు జారీలాంటి ఆర్థిక పరమైన పనుల్లో మునిగి తేలారు. ఇలాంటి విధాన పరమైన పనుల్లో సలహాదారులు కలుగచేసుకో కూడదు. కాని ఈయన ఏకంగా మనిగిపోయారు.

### 9. రజనీష్‌కుమార్

**- ప్రభుత్వ ఆర్థిక సలహాదారులు**

2021 సెప్టెంబర్ 6న సలహాదారుగా నియమింపబడిన రజనీష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేసి అంతకుముందే రిటైర్ అయ్యారు. ఎస్బీఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రీమియర్ బ్యాంకు చేర్మెన్‌గా రిటైర్ కాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరి పలు బ్యాంకులనుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లోన్లు ఇప్పించడంలో పాత్ర పోషించారు. ఆంధ్రా బ్యాంకులు, బరోడా బ్యాంకుల నుంచి 2021లో లోన్లు ఎలా వచ్చాయో అందరికీ తెలిసిందే. చివరికి రిజర్వ్ బ్యాంకు కలుగజేసుకొని చెబితే కానీ ఆ బ్యాంకులు ఆపలేదు.

### 10. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

జీవో నెంబర్ 78తో 2019 సెప్టెంబర్ 20న సలహాదారునిగా వచ్చిన ఈయన జగన్‌కు దగ్గరి బంధువు. ఐటీ అడ్వైజర్‌గా నియమింపబడి ప్రభుత్వానికి ఏమి సలహాలిచ్చారో, ఎన్ని కంపెనీలు తెచ్చారో ఎవ్వరికీ తెలియదు. కాని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి వైసీపీ పార్టీ కోసం ఐప్యాక్ ను కోఆర్డినేషన్ చేస్తూ, వాలంటీర్ల కోసం ఏర్పరచబడిన ఎఫ్ఓఏని కూడా తెరవెనుక నుండి పార్టీ కోసం చూస్తుంటారు. ఇలా చెప్పుకొంటూ పోతే.. ప్రభుత్వ సలహాదారులంతా వైసీపీ అస్మదీయుల సమూహమే. ఇటువంటి సలహాదారులను పెట్టుకుని ప్రజా సొమ్ములను లక్షల్లో కుమ్మరించి జగన్ చేసిన మోసం అంతా ఇంతా కాదని విజయకుమార్ వివరించారు.

## గులకరాయి డ్రామాలో పాత్రధారులైన

# పోలీసులను వదలిపెట్టం

- జగన్ డైరెక్షన్‌లో జరిగిన కుట్రలో వెల్లంపల్లి, కోవర్ట్ నానిల పాత్ర
- టీడీపీ నేత బొండాను ఇరికించేందుకు కుట్ర
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి,చైతన్యరథం: జగన్ పర్సనల్ సర్వీసుగా వ్యవహరిస్తూ గులకరాయి డ్రామాలో పాత్రదారులయ్యే పోలీసు అధికారులను వదలిపెట్టేదిలేదని, రాష్ట్రంలో రాబోయేది ఎన్డీయే ప్రభుత్వమేనని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. గులకరాయి ఘటనలో టీడీపీ నేత బొండా ఉమాను ఇరికించే కుట్ర జరుగుతోంది, ఆయన కచ్చితంగా గెలవబోతున్నాడని తెలిసే జగన్ డైరెక్షన్‌లో బొండా ఉమా ప్రత్యర్థి అభ్యర్థి వెల్లంపల్లి, కోవర్ట్ నాని కలిసి గులకరాయి డ్రామా కుట్రకు తెరలేపారని అన్నారు. బుధవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టాభిరామ్ మాట్లాడుతూ జగన్ డ్రామాలను చూసి జనం ఆశ్చర్య పోతున్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు కోడి కత్తి డ్రామాతో దళిత బిడ్డను బలిచేసి కోడికత్తి శీనును ఐదు సంవత్సరాలు జైల్లో మగ్గేలా చేశాడన్నారు. కోడి కత్తి శీను తాను జైల్లో కలిసినప్పుడు జగన్ మోసానికి తాను బలైనానని తనకు చెప్పినట్లు పట్టాభి తెలిపారు. అదే విధంగా ఈ గులక రాయి డ్రామాలో కూడా బీసీ వర్గానికి చెందిన వడ్డెర కులస్తులను దాదాపు పదిమంది పిల్లలను బలవంతంగా అరెస్ట్ చేసి తీసుకెళ్లి చిత్ర హింసలకు గురి చేస్తున్నారన్నారు. విజయవాడ సీపీ ఆధ్వర్యంలో ఈ అక్రమ అరెస్టులు జరిగాయన్నారు. టీడీపీలో చేరిన దుర్గారావును అదుపులోకి తీసుకుని థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తున్నట్లు తెలిసిందన్నారు.

### టీడీపీ నేత బొండాను ఇరికించేందుకు కుట్ర

వైసీపీ అరాచాకాలపై పోరాడుతున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావును గులకరాయి డ్రామాలో ఇరికించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని పట్టాభి పేర్కొన్నారు.. పోలీస్ శాఖ డీజీ, ఇంటిలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులు, విజయవాడ కమిషనర్ లు ఏదోరకంగా బోండా ఉమామహేశ్వరావును ఇరుకున పెట్టేందుకు ముందుగా ప్రణాళికలు రచించారన్నారు. అందులో భాగంగానే జగన్ రెడ్డి బస్సు యాత్రలో కరెంట్ తీసేసి గులకరాయి డ్రామాకు తెరలేపారన్నారు.

### జగన్ డైరెక్షన్.. సుత్రదారులుగా వెల్లంపల్లి, కేశినేని నాని

జగన్ డైరెక్షన్‌లో ఈ కుట్రలో ప్రధానపాత్ర పోషించిన వ్యక్తి వెల్లంపల్లి అని పట్టాభి అన్నారు. వెల్లంపల్లి ఒక గజ దొంగ అని.. విజయవాడ వెస్ట్ ను పూర్తిగా దోచుకున్న దుర్మార్గుడు, వ్యాపారస్తులను వేధించిన నీచుడు, దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి వెల్లంపల్లి చేయని అక్రమాలు లేవన్నారు. ఆఖరికి కొబ్బరి చిప్పలను కూడా వదిలి పెట్టని.. కొబ్బరి చిప్పల మంత్రి అని.. ఈ గులకరాయి దాడిలో కొబ్బరి చిప్పల మంత్రే కీలక సూత్రాదారి అని అన్నారు. దేవుడికి సంబంధించిన వెండి వస్తువులను మాయం చేసిన ఘనుడు వెల్లంపల్లి అన్నారు. మరో వైపు



టీడీపీలో ఉంటూ జగన్ రెడ్డి విసిరే చిల్లరకు ఆశపడిన వ్యక్తి కేశినేని నాని అని.. పూర్తిగా దివాళా తీసిన వ్యక్తి, బ్యాంకులను మోసం చేసిన వ్యక్తి ఈ కోవర్ట్ నాని అన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ కు చేసిన మోసం, ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ కు టోపి పెట్టే ప్రయత్నం, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు ఎగ్గొట్టిన వైనం.. ఎవరికి తెలియదు నీ చరిత్ర అన్నారు. నువ్వు నడిపే హెూటల్ డైరెక్టర్లు ఎవరో బయటపెట్టాలన్నారు. నువ్వు బ్యాంకులకు బురిడి కొట్టించిన వ్యక్తివి కాబట్టే నీవు చేసే వ్యాపారాలకు పేర్లు మార్చి నీ గుమస్తాల పేర్లు పెట్టాకున్నావన్నారు. ఇటు వంటి చీటర్లను పెట్టుకుని బొండా ఉమామహేశ్వరరావు, కేశినేని చిన్నిలపై గెలిచేందుకు జగన్ కుట్రకు తెరలేపారని విమర్శించారు.

### జగన్‌కు కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు

విజయవాడ కమిషనర్ క్రాంతి రాణా ప్రెస్ మీట్ ఒక జబర్దస్ కామెడీ షో కింద మారిపోయింది. అరచేతి సైజులో ఉన్న రాయి ముఖ్యమంత్రికి తగిలి, వెల్లంపల్లికి తగిలి అటునుండి అటే గాల్లో ఎగిరిపోయిందట..!? కొద్దిగా కూడా కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారు. ఇటువంటి డ్రామాల్లో పాత్రదారులు అవ్వడం సిగ్గుచేటు. ఖచ్చితంగా వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే ఎవరిని కూడా వదిలిపెట్టం. జగన్ పర్సనల్ సర్వీస్ చేస్తున్న పోలీసులను వదిలి పెట్టం. పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో ఈ పోలీసు అధికారులు గమనించాలి. ప్రభాకర్ రావు పరిస్థితి ఏమైందో తెలుసుకోవాలి. రేపు మీ పరిస్థితి కూడే అదే కాబోతుంది. వైసీపీకి కొమ్ముకాస్తున్న క్రాంతి రానా, సీతారామాంజనేయులు లాంటి అధికారుల ఇకనైనా మారాలని పట్టాభి హెచ్చరించారు.

### బీసీలకు అండగా టీడీపీ

గతంలో దళిత బిడ్డను బలి పశువులు చేసి ఇప్పు బలహీన వర్గాల పిల్లలను మీ కార్యాలయాల్లో బందించి చిత్ర హింసలకు గురిచేస్తారా? బీసీలు అంటే అంత లెక్క లేకుండా ఉందా. కచ్చితంగా దీని పర్యాయవసానం అనుభవిస్తారు. బీసీలకు వెన్నెముకగా టీడీపీ ఉంది. టీడీపీ చూస్తూ ఊరుకోదు. ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కడుపు మంటతో ఉన్నారు. బీసీ బిడ్డ అమర్నాథ్ ను ఏవిధంగా పెట్రోల్ పోసి తగలబెట్టారో... ఒక దళిత బిడ్డ కిరణ్ చావుకు ఏరకంగా కారణం అయ్యారో.. ఒక మైనార్టీ బిడ్డ మిస్బా చావుకు ఏరకంగా కారణం అయ్యారో ప్రజలు మరచిపోలేదు. కచ్చితంగా బలహీన వర్గాలు వైసీపీకి బుద్ధి చెబుతాయని పట్టాభి స్పష్టం చేశారు.

---

వెల్లంపల్లి, కేశినేని నానీల

## కాల్ రికార్డ్‌లను బయట పెట్టాలి

- వన్ టౌన్ రౌడీతో గులకరాయ ఘటనకు ప్లాన్
- బలహీన వర్గాలను బలిచేసేందుకు జగన్ కుట్ర
- టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్



అమరావతి, చైతన్యరథం: జగన్నాటకంతో బలహీన వర్గాలను బలిచేసేందుకు జగన్ కుట్ర పన్నుతున్నాడని టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ మండిపడ్డారు. రూట్ మ్యాప్ మార్చి, కావాలనే కరెంట్ కట్ చేసి, రాయితో దాడి చేయించుకుని సానుభూతి పొందేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

### వన్ టౌన్ రౌడీతో రాయిదాడికి ప్లాన్

బస్సు యాత్రకు ప్రజాధరణ లేకపోవడంతో విజయవాడలో వన్ టౌన్ రౌడీతో రాయి ఘటనకు జగన్ గ్యాంగ్ ప్లాన్ చేశారని. అందులో కోవర్ట్ నాని, వెల్లపంల్లి శ్రీనివారావులు ముఖ్య పాత్ర పహించారని రాకేష్ విమర్శించారు. వెల్లంపల్లి, కేశినేని నానీల కాల్ రికార్డ్స్ లను బయట పెడితే అసలు నిజం బయటకు వస్తుందన్నారు. దాడి జరిగిన రాయి ఎక్కడకు పోయింది.? దాడి జరిగినా బస్సు యాత్ర ఎందుకు కొనసాగించారు.? ఇదంతా నాటకంలో భాగంగానే చేశారని మండిపడ్డారు.

### ప్లాన్ ప్రకారం దాడి... ప్లకార్డ్‌లతో వెంటనే నిరసన

జగన్ బస్సు యాత్రకు ప్రజాధరణ లేకపోవడంతో ముందుగానే ప్లాన్ ప్రకారం రాయి దాడి చేయించుకుని.. ప్లకార్డ్ లతో వెంటనే చంద్రబాబు వ్యతిరేకంగా నిరసనలు తెరలేపారన్నారు. వైసీపీ అనుంగులుగా వ్యవహరిస్తున్న పోలీసులు ఈ డ్రామాకు కొమ్ము కాస్తున్నారన్నారు. చీకట్లు సృష్టించుకుని రౌడీలను పురమాయించుకుని పిల్లలకు డబ్బులు ఎరచూపి రాళ్ల దాడి చేయించుకుని నేడు బీసీల బిడ్డలను బలిచేసేందుకు కుట్ర పన్ని టీడీపీపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారన్నారు.

---

## వైసీపీ ఘోరంగా ఓడిపోతోందని చెబుతున్న 11 సర్వేలు

- ఓటమి భయంతో వైసీపీ కుట్రలు, అసత్య ప్రచారాలు
- శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్



అమరావతి, చైతన్యరథం: అనతి కాలంలో జరగబోయే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోతుందని సుమారు 11 సర్వేలు తెలిపాయని శాసనమండలి మాజీ చైర్మన్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ తెలిపారు. ఓడిపోతామనే భయంతో ఎలాగైనా గెలవాలని వైసీపీ కుట్రలు చేస్తోందని, అసత్య ప్రచారాలకు ఒడిగడుతోందని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ.. జగన్ నిర్వహిస్తున్న సిద్ధం సభలు వెలవెల బోతున్నాయి. ఓడిపోబోతున్నాం అన్న భయంతో వైసీపీ మళ్లీ కుట్రలు పన్నుతోంది. కుతంత్రాలు చేస్తోంది. అసత్య ప్రచారాలు చేసి మళ్లీ ఓట్లు గుంజుకోవాలని చూస్తోంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల్ని మోసం చేయాలని మరోసారి పన్నాగాలు పన్నుతోంది. ముస్లింలు నిరుద్యోగం, అవిద్యతో బాధపడుతూ సతమతమవుతున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అమలుపరచిన పథకాలు అమలు చేయకుండా వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. బడ్జెట్లో కేటాయించిన మైనారిటీ కార్పొరేషన్ నిధుల్ని నవరత్నాలకు దారిమళ్లించిన మోసపు జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని ముస్లిం సమాజం కృతనిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో ముస్లింలకు తనవైపుకు తిప్పుకునేందుకు 4 శాతం రిజర్వేషన్‌పై, లేని ఎన్నార్సీ చట్టంపై జగన్‌రెడ్డి అపోహలు సృష్టిస్తున్నారు. ముస్లింలను అభద్రతా భావానికి గురిచేస్తున్నారు. 4 శాతం రిజర్వేషన్‌కి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. 2014 నుండి 2018 మార్చి వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వంతో జత కట్టింది. కలిసి పనిచేసింది. కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉన్నప్పటికి విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ ను నూటికి నూరు శాతం అమలు చేసింది. ఈ 4 శాతం రిజర్వేషన్ కేసు సుప్రీం కోర్టులో నడుస్తోంది. కేసు విచారణకు వస్తే చట్టబద్దత కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చట్టపరంగా, రాజ్యాంగపరంగా నిష్ణాతులైన ఇద్దరు లాయర్లను పెట్టి వాదించిందన్న విషయం ముస్లిం సమాజం గుర్తుంచుకోవాలి. కేవలం అమలు చేయటమేకాక దాన్ని చట్టబద్దత కల్పించడానికి కూడా తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలకు తిలోదకాలిచ్చారు. ఈ 5 సంవత్సరాల్లో ఒక్కరికి ఒక్క ఉద్యోగం రాలేదు. 4 శాతం రిజర్వేషన్ విషయంలో వైసీపీ టీడీపీపై బురద జల్లడం సరైంది కాదు. 25 రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. వైసీపీ ఓడిపోబోతున్న విషయాన్ని 11 సర్వేలు ఢంకా బజాయించి చెబుతున్నాయి. ఒక్క టీడీపీనే 144 స్థానాలకు పోటీ చేస్తోంది. 120 స్థానాలకు తక్కువ కాకుండా శాసనసభ స్థానాలు గెలుస్తాం. మిత్రపక్షాలు కూడా సుమారుగా 20 నుండి 25 సీట్లు గెలుస్తాయి. 160 స్థానాలు గెలిచే పరిస్థితులు ఈనాడు రాష్ట్రంలో ఉన్నాయి. టీడీపీ 4 శాతం రిజర్వేషన్ ల హామీకి కట్టుబడి ఉంటుంది. తూ.చా తప్పకుండా అమలు చేస్తాం. ఈ విధానాన్ని ఎవరూ ప్రశ్నించలేరు, ఎవరూ అడ్డుకోలేరు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వారిని తెలుగుదేశం పార్టీ కట్టడి చేస్తుంది. ఎవ్వరినీ ముస్లింల దరిదాపుల్లోకి రానీయకుండా అడ్డుకుంటుంది. ముస్లిం ధార్మిక విషయాల్లో కలుగజేసుకునే వాటిని కూడా కట్టడి చేస్తుంది. వైసీపీ అసత్య ప్రచారాలకు, మోసపూరిత విధానాలకు ముస్లింలు ప్రభావితం కాకూడదు. వైసీపీని గద్దె దించడంలో ముస్లింలు సహకరించాలి" అని మాజీ శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ కోరారు.

# ఎన్నికల ప్రచార యుద్ధంలోకి ప్రవాసాంధ్రులు

- విదేశాల నుండే ప్రభావితం చేయగలిగేవారికి ఫోన్లు
- రెండు లక్షల మంది టార్గెట్
- ప్రత్యక్ష కార్యాచరణలోకి మూడు వేల మంది
- సోషల్ మీడియాలోనూ చురుకైన పాత్ర



అమరావతి, చైతన్యరథం: ఎన్నికల చరిత్రలో ఒక్క ఓటుతో ఫలితం మారిపోయిన ఘటనలూ చూస్తూ ఉంటాం. ఇటువంటి నేపథ్యంలో ఒక్క కుటుంబాన్ని అనుకూలంగా మార్చుకున్నా ఆ పోటీ చేసే అభ్యర్థికి ఎంతో ప్రయోజనం. ఇటువంటి లక్ష్యంతోనే టీడీపీకి చెందిన ప్రవాసాంధ్రులు ఎన్నికల ప్రచార కదన రంగంలోకి దూకుతున్నారు. కొందరు సెలవులు పెట్టి సొంత ప్రాంతాలకు వచ్చి రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబును తిరిగి సీఎంను చేయాలనే లక్ష్యంతో ఎన్నికల పనిలో నిమగ్నమౌతున్నారు. ప్రత్యక్షంగా పాల్గొన లేనివారు విదేశాల్లో ఉంటూనే ప్రచార యుద్ధం కొనసాగిస్తున్నారు. టీడీపీ ఎన్ఆర్ఐ విభాగంలో 23 వేల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. వీరంతా తమ వంతు కృషిలో భాగంగా ముందుకు వచ్చి తమ స్వస్థలాల్లో ఓటర్లను ప్రభావితం చేయగలిన వారికి ఫోన్లు చేసి వారిని ఎన్డీయే కూటమికి అనుకూలంగా మార్చుతున్నారు.

## రెండు లక్షల మంది టార్గెట్

ఇప్పటికే ప్రవాసాంధ్రులు గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభావితం చేయగల్గిన వారికి ఫోన్లు చేస్తున్నారు. వీరిలో పూజారులు, ఇమామ్‌లు, ఫాస్టర్లు, టీచర్లు, చిరు వ్యాపారులు, చేతి వృత్తిదారులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఇప్పటి వరకు 40వేల మందికి ఫోన్లు చేశారు. వీరినుండి అద్భుతమైనస్పందన లభించింది. టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధికి, ఇప్పటి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి తేడాను వీరు వివరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై ఎలాంటి భారాలు వేసిందో వివరిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అభివృద్ధిని ఎలా పరుగులు పెట్టిస్తారో విశదీకరిస్తున్నారు.ఎన్నికలు జరిగేలోపు దాదాపు రెండు లక్షల మందిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు ఇలా ఫోన్లుచేసి పట్టభద్రులను చాలా మందిని ప్రభావితం చేశారు. దీంతో టీడీపీకి మంచి ఫలితాలు వచ్చాయి. ఇదే మాదిరి ఈ ఎన్నికల్లోనూ ఆయా గ్రామాల్లో, పట్టణాల్లో ఓటర్లును ప్రభావితం చేయగల్గిన వ్యక్తులకు ఫోన్లు చేసి మాట్లాడుతున్నారు. వారికి ఎన్ఆర్ఐలు వ్యక్తిగతంగా కూడా భరోసా ఇస్తున్నారు. తాము ఒక్కొక్కరం పదిమందికి ఉపాధిని చూపించగలమని ధీమాగా చెబుతున్నారు. వీరి కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఎన్ఆర్ఐ టీడీపీ వెబ్‌సైట్ నుండే వీరు ఫోన్లు చేయవచ్చు. డ్యాష్‌బోర్డులోకి వెళితే ప్రతి ప్రవాసాంధ్రుడికివారి గ్రామంలో, వారి పట్టణంలో ఎవరెవరు ప్రభావితం చేయగల్గినవారు ఉన్నారో జాబితా కనిపిస్తుంది. ఆ జాబితాలో ఉన్నవారికి ఫోన్లు చేసి వారిని ఎన్డీయే అనుకూలంగా మార్చవచ్చు" అని ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేమూరి రవికుమార్ చెప్పారు.

## ప్రత్యక్ష కార్యాచరణలోకి మూడు వేల మంది

క్షేత్రస్థాయిలోకి వచ్చి పని చేస్తామని ప్రవాసాంధ్రులు ఇప్పటికే ఎన్ఆర్ఐటీడీపీ వద్ద 1500 మంది దాకా రిజిస్టర్ చేయించుకున్నారు. రోజు రోజుకూ ఈ సంఖ్య పెరుగుతోంది. ఈ సంఖ్య మూడు వేలకు చేరుతుందని వారు భావిస్తున్నారు. ఇలా ప్రత్యక్ష కార్యాచరణలోకి వచ్చేవారికి మూడు అప్షన్లు ఇచ్చినట్లు గల్ఫ్ ప్రాంత అధ్యక్షుడు రవి రాధాకృష్ణ చెప్పారు. "ముందుగా వారి స్వంత నియోజకవర్గాలకు వెళ్లి పని చేయమని చెబుతున్నాం. వీరు అక్కడి వెళ్లి ఒక క్లస్టర్ ను ఎంచుకోని పని చేయవచ్చు. లేదా ఎమ్మెల్యే అభ్యర్థి సూచించిన ప్రాంతంలో పని చేయవచ్చు. రెండో అప్షన్‌గా టీడీపీ సంప్రదాయంగా బలహీనంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో పని చేయాలని చెబుతున్నాం. ఇక్కడ కూడా ఒక క్లస్టర్‌ను ఎంచుకొని ప్రవాసాంధ్రులు తమ సామర్థ్యంతో ఒక్కొక్కరు పది కుటుంబాలను మార్చగలిగినా చాలు. ఇక మూడో అప్షన్ కింద తీవ్రమైన పోటీ ఉన్న కొన్ని కీలక నియోజకవర్గాల్లో పని చేయడం. ఎక్కడ పని చేసినా ప్రవాసాంధ్రులు జాగ్రత్తగా పని చేయాలి. వీలైనంతవరకు ఘర్షణల జోలికి వెళ్లకుండా ఉండాలి. ఎటువంటి సమస్య వచ్చినా మాకు రిపోర్ట్ చేయమన్నాం. మేం వెంటనే టీడీపీ లీగల్ టీమ్‌ను సంప్రదించి అవసరమైన సహాయాన్ని అందిస్తాం" అని రవి రాధాకృష్ణ తెలిపారు.

## సోషల్ మీడియాలోనూ చురుకైన పాత్ర

టీడీపీ ప్రవాసాంధ్రులు అత్యధిక మంది ఐటీ రంగంలో పని చేసేవారే. వీరిందరికీ సోషల్ మీడియాపై పని చేయడం కొట్టిన పిండి. దీంతో వీరు ఈ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. వివిధ పేర్లతో యూట్యూబ్ ఛానళ్లు నడుపుతూ స్థానికంగా ఉన్న సమస్యలను వెలుగులోకి తెస్తున్నారు. ఒక నిమిషం నిడివి గల రీల్స్ చేస్తూ యువతలో చైతన్యాన్ని రగిలిస్తున్నారు. యువతను, న్యూట్రల్ ఓటర్లను ఆకర్షించే పని పెద్ద ఎత్తున చేస్తున్నారు. చాలా మంది ప్రవాసాంధ్రులు నియోజవర్గాల వారీగా వారి స్వంత చొరవతో ఈ పని చేస్తున్నారు. వీరు కాకుండా ఎన్ఆర్ఐటీడీపీ సెల్ కింద 50 మంది నిరంతరం సోషల్ మీడియా మీదే పని చేస్తున్నారు. వీరంతా ఉచిత సర్వీసు చేస్తున్నారు. మొన్నటి వరకు ఓటర్ల జాబితాలో డూప్లికేట్ ఓట్లను, దొంగ ఓట్లను తొలగించడం, డిలీట్ అయిన టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తిరిగి చేర్పించే పనిని కూడా వీరు సమర్ధవంతంగా నిర్వహించారు.





### అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారానికి జన నీరాజనం

టెక్కలి: టెక్కలి నియోకవర్గంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం పట్టారు. కోటబొమ్మాళి మండలం సరియాపల్లి, కొత్తపల్లి పంచాయతీల్లో అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. జనసేన నాయకులు కూడా భారీ సంఖ్యలో ఈ ప్రచారంలో పాల్గొన్నారు.





# జగన్ రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను ముంచేశాడు

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- మరో మోసం చేయడానికి జగన్ రెడ్డి బస్సుయాత్ర
- అమలుకు నోచుకోని 85 శాతం గత హామీలు
- జిల్లాకు ఇచ్చిన 46 హామీల్లో 100% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర నేడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో మొదటి రోజు బస్సుయాత్రలో భాగంగా జగన్‌రెడ్డి రావులపాలెం, జొన్నాడ మీదుగా పొట్టిలంక, కడియపులంక, వేమగిరి, మోరంపూడి జంక్షన్, తాడికొట జంక్షన్, దేవిచౌక్, రాజానగరం నుండి ఎస్‌టీ రాజపురం వరకు పర్యటించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్దాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ఉమ్మడి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### తూర్పు గోదావరి జిల్లాను ముంచేశాడు

గత పాదయాత్రలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి జగన్ రెడ్డి మొత్తం 46 హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. అంటే 100 శాతం హామీలు అమలుకు నోచుకోలేదు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. పంట చెరువులను చేపల చెరువుగా మర్చాడాన్ని అరికడతాం
2. కొబ్బరి రైతులను ఆదుకుంటాం.
3. స్థానిక అంబాజీపేట మార్కెట్ కొబ్బరి దుకాణాలతో కళకళలాడేలా చేస్తాను.
4. పి.గన్నవరం నియోజకవర్గంలో శీతల గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.
5. అప్పనపల్లి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి మామిడికుదురు, మందడి, పెదపట్నం లంక సహా పలు గ్రామాలకు తాగునీరు అందిస్తాం.
6. తమలపాకు రైతులను ఆదుకుంటాం.
7. అనపర్తి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలులో దళారులకు చెక్ పెడతాం.
8. లింగాల చెరువు, రాళ్లకాంద్రిక చెరువు, వెంకటరాజు చెరువుల అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాం.
9. గిరిపుత్రులను ఆదుకుంటాం, పోడు భూములను కాపాడతాం.
10. తిమ్మవరం, బావన్న చెరువులను అభివృద్ధి చేస్తాం.
11. పత్తిపాడు ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం. డాక్టర్లు, సిబ్బందిని నియమించి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం.
12. ఆయిల్ ఫావమ్ రైతులను ఆదుకుంటాం.
13. ఏలేరు రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలో పొలాలలకు సాగునీరు అందిస్తాం.
14. పుష్కర ఎత్తిపోతల పథకంలో 14వ లిఫ్ట్ ఏర్పాటుచేసి గ్రామాలకు మంచినీరు అందిస్తాం.
15. తిరుమాలయపల్లి కాలువకు ఏలేరు నుంచి పంపుల ద్వారా నీరు అందించి రైతులను ఆదుకుంటాం.
16. అధికారంలోకి రాగానే చెరుకు రైతులను ఆదుకుంటాం. గిట్టుబాటు ధర కల్పిస్తాం.
17. పెద్దాపురం, సామర్ల కోటలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. డయేరియా అరికట్టేందుకు ధవలేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ వేసేందుకు చర్యలు తీసుకుంటా
18. మట్టి తవ్వకాలను, చెరువుల కబ్జాలను అడ్డుకుంటాం.
19. పెద్దాపురం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరుస్తాం. సిబ్బంది కొరత తీరుస్తాం.
20. కాకినాడ సిటీలో ఆయిల్ మాఫియా, డీజిల్ మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం.
21. కాకినాడలో భూ కబ్జాలను అరికడతా
22. కార్పొరేషన్ రుణాలు అర్హులకు అందేలా చేస్తా. రుణాలు ఇచ్చేందుకు లంచం అన్న మాట లేకుండా చేస్తా.
23. కాకినాడ సిటీలో రోడ్లు, డ్రైనేజీ సమస్య తీరుస్తాం.
24. ఆవా స్కీమ్ కింద నగరానికి మంచినీటి సదుపాయం మెరుగుపరుస్తాం.
25. కాకినాడలో స్మార్ట్ సిటీ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా సహకరిస్తాం.
26. కాకినాడ ఏరియా ఆసుపత్రిలో సుదపాయాలు మెరుగుపరుస్తాం.
27. కాకినాడులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.
28. తమ్మవరం పరిధిలో 300 ఎకరాలకు సంబంధించిన వివాదాన్ని రైతులకు అనుకూలంగా పరిష్కరిస్తాం.
29. కాకినాడ శివారు ప్రాంతంలో పేదలను కొట్టి దోచిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.
30. ఉప్పాడ చీరలకు గత వైభవం తెస్తాం.
31. కాకినాదలో మెరైన్ యూనివర్శిటీని స్థాపిస్తాం. కాకినాడ వాటర్ పోర్ట్ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలు ఇస్తాం.
32. పిఠాపురంలో శ్రీపాద వల్లభ స్వామి ఆస్తులను పర్యవేక్షిస్తాం.
33. పిఠాపురం ఏరియా ఆసుపత్రిలో సదుపాయాలు మెరుగుపరుస్తాం.
34. ఏలేరు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేసి ఆ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తాం.
35. పిఠాపురం బ్రాంచ్ కెనాల్‌ను అభివృద్ధి చేసి రైతాంగాన్ని ఆదుకుంటాం.
36. ఉప్పుటేరు వద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మిస్తాం.
36. పిఠాపురంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తాం.
37. తునిలో మంచినీటి సమస్య పరిష్కరిస్తాం.
38. తునిలో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం. డ్రైనేజీల కోసం ఆక్రమించిన భూములను వెనక్కి తీసుకుంటాం.
39. ఇసుక మాఫియాను అడ్డుకుంటాం.
40. తొండంగి మండలంలో ఉత్తరాధి మఠానికి చెందిన 425 ఎకరాల భూమిని కబ్జా నుంచి కాపాడతాం.
41. తునిలో అక్వా పరిశ్రమలకు పూర్వ వైభవం తెస్తాం.
42. తుని ప్రాంతీయ ఆస్పత్రిని అభివృద్ధి చేసి సిబ్బంది కొరత తీరుస్తాం. నూతన పరికరాలు సమకూరుస్తాం.
43. ఏలేశ్వరం రిజర్వాయర్ నుండి వీలైనంత ఎక్కువ ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడతాం.
44. ముసురుమిల్లి ప్రాజెక్ట్ ద్వారా పంటలకు సరిపడా నీరందిస్తాం.
45. జగ్గంపేట నియోజకవర్గంలో చెరుకు రైతులను ఆదుకుంటాం.
46. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏరియా ఆస్పత్రిగా మారుస్తాం.

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేధించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, అసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# రాబోయేది టీడీపీ ప్రభుత్వమే: వేమిరెడ్డి

- గంగపట్నంలో వేమిరెడ్డి దంపతుల అధ్వర్యంలో 100 కుటుంబాల చేరిక
- మే 13 పోలింగ్ తర్వాత విజయసాయి రెడ్డి ఢిల్లీకే పరిమితం
- వైసీపీ నాయకులకు మాటలు ఎక్కువ, పని తక్కువ
- పార్టీలో చేరిన వారికి మా అండ ఎప్పుడూ ఉంటుంది - ప్రశాంతిరెడ్డి

కోవూరు, చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే కూటమి ప్రభుత్వమేనని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇందుకూరుపేట మండలం గంగపట్నంలో రామచంద్రానాయుడు, చైతన్య నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వేమిరెడ్డి మాట్లాడుతూ... పార్టీలో చేరినవారికి తప్పకుండా తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. బుధవారం 3ప్రాంతాల్లో చేరికల కార్యక్రమాల్లో పాల్గొన్నామని, చేరికలు చూస్తుంటే వచ్చేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం అవుతోందన్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ కూడా ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మద్దతు ఉంటుందన్నారు. ఇదే నియోజకవర్గంలో ఇఫ్కోకు సంబంధించి వేల ఎకరాల ప్రభుత్వభూమి అందుబాటులో ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుని కంపెనీలు తెస్తే యువతకు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్నారు. కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా, రాష్ట్రం బాగుపడాలన్నా చంద్రబాబు నాయుడు సీఎం అవ్వాల్సిన అవసరం ఉందనిచెప్పారు. కోవూరు ఎమ్మెల్యేకు ఓటమి ఖాయమైందని, అందుకే అర్థంపర్థం లేని కామెంట్స్ చేస్తున్నారన్నారు. వైసీపీ తరఫున ఎంపీగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డి మే 13 న పోలింగ్ అయిన వెంటనే ఢిల్లీ వెళ్లిపోతారని, ప్రజలెవరికీ అందుబాటులో ఉండరన్నారు. తాము మీ ఇంటి మనుషులుగా ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.



అనంతరం ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. పల్లెలు పట్టణాలు అయ్యే అవకాశం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలకు మంచి చేసే ఉద్దేశంతో పార్టీలో చేరినవారికి సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. వైసీపీ నాయకులు మాటలు ఎక్కువ. చేతలు తక్కువన్నారు. 6సార్లు ఎమ్మెల్యేలు అయినవారు నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయం లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఈ నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం కావాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ముసుగు దొరలకు ముకుతాడు

[illegible]

ఎందరో సలహాదారులు.. అందరికీ ముకుతాళ్లు!!

# మరి.. జగన్ పేరు చెబితే..

# ఏం గుర్తుకొస్తాయ్!?

వంద మోసాలు, కుట్రలు గుర్తుకొస్తాయి. జగన్ పేరు చెబితే -తల్లిని చెల్లిని బయటకు గెంటేయడం గుర్తొస్తుంది. కుట్రతో కూల్చివేసిన ప్రజావేదిక గుర్తొస్తుంది. మూర్ఖత్వంతో మరణశాసనం రాసిన అమరావతి గుర్తొస్తుంది. పాడుపెట్టిన ఐదుకోట్ల ఆంధ్రుల జల దేవాలయం పోలవరం గుర్తొస్తుంది. అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నక్యాంటీన్ల రద్దు గుర్తొస్తుంది. ఐదేళ్లు పెంచి బాదుతున్న విద్యుత్ చార్జీలు గుర్తొస్తున్నాయి. వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యలు, అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ గుర్తొస్తుంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఆటవిక రాజ్యాన్ని పిలుస్తున్న తాలిబన్ల పాలన గుర్తుకువస్తుంది.

నీరుకొండ ప్రసాద్

[illegible]

**జనం కళ్లకు గంతలుకట్టే రాజకీయంతో జగన్ రాటుదేలాడు. గత ఎన్నికల ముందు కోడి కత్తి డ్రామా, గొడ్డలి వేటు డ్రామా ఆడిన జగన్ ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడి ప్రజల సానుభూతి పొందాలని నానా పాట్లు పడుతున్నారు. బూటకపు హామీలతో బురిడీకొట్టించి అధికారంలోకి వచ్చిన జగన్ ఇచ్చిన హామీలన్నిటికీ పంగనామాలు పెట్టారని జనానికి అర్థమైంది. అందుకే -ఎన్నికలకు తామంతా సిద్ధమంటూ మరోసారి మోసపు వలలు తీసుకొని జనంలోకి వస్తున్నా.. జనం పట్టించుకోవడం లేదు. పేదల సంక్షేమంలో అందరికన్నా తానే మిన్న అని నిత్యం అబద్ధాలు వల్లె వేస్తున్న జగన్‌రెడ్డిని జనం ఎంతవరకూ నమ్ముతారన్నది పోలింగ్ రోజున తేలిపోతుంది.**

## మాటకు మాట



**బాబుకు అభివృద్ధికి ఏంటి సంబంధం? ఆయనదంతా సెల్ఫ్ డబ్బా: జగన్మోహన్‌రెడ్డి**



[illegible]

# వంగవీటి కుటుంబం ప్రజల కోసం పుట్టింది: పులివర్తి నాని



చంద్రగిరి చైతన్యరథం: వంగవీటి కుటుంబం పదవుల కోసం పుట్టలేదని ప్రజల కోసం పుట్టిందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం చంద్రగిరి మండలం, తొండవాడలో ఓ ప్రైవేట్ కళ్యాణ మంటపంలో పులివర్తి నాని అధ్వర్యంలో బలిజ కుటుంబ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాపు ఉద్యమ నేత వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు వారిని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం సి.మల్లవరం జంక్షన్ నుంచి తొండవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభను ఉద్దేశించి పులివర్తి నాని ప్రసంగించారు. బలిజలు ఆత్మీయ సమావేశం విచ్చేసిన వంగవీటి రాధకు ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ వంగవీటి రంగా ఓ కులానికి, వర్గానికి చెందిన వ్యక్తి కాదని కీర్తించారు. నిరంతరం బడుగు బలహీన పీడిత వర్గాల తరపున పోరాటం చేస్తూ ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. రాధకు టీడీపీ టిక్కెట్ ఇవ్వలేదని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు ధీటుగా సమాధానం చెప్పాలి పులివర్తి నాని... రాధ వద్దన్నారని, ప్రజలు బాగుండాలని రంగ బాటలో పయనిస్తానని చెప్పినట్లు తెలిపారు. పదవులు ఎవరు వద్దు అన్నారు కానీ, ప్రజల కోసం ఆ కుటుంబం చేస్తున్న త్యాగం చిరస్మరణీయమన్నారు. టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా నిలబడుతున్నా, అందరికీ సమ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడుగా అన్ని వర్గాలకు పదవులు ఇచ్చానని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిచిన తర్వాత బలిజ, ఇతర ఏ కులాలకు పదవులు ఇవ్వలేదు.. ఆయన కుటుంబ సమస్యలకు మాత్రం పదవులు కట్టబెట్టారని విమర్శలు గుప్పించారు. చంద్రగిరిలో టీడీపీ గెలిచి20 సంవత్సరాల అవుతుంది. చివరగా నారా రామ్మూర్తి నాయుడు గెలిచారని ఈసారి చరిత్ర తిరగరాయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం వంగవీటి రాధా మాట్లాడుతూ.. చేయి చేయి కలుపు చేజారదు గెలుపు అన్న నా తండ్రి వంగవీటి రంగా స్ఫూర్తితో ప్రజల కోసం రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ తరపున ప్రచారం చేస్తున్నానని వంగవీటి రాధాకృష్ణ అన్నారు. మాకు భాధ్యత అర్హత కల్పించిన కార్యకర్తలు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పదవులు కంటే ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని మా నాయకుడు వంగవీటి రంగా మాకు నేర్పిన పాఠాలని



అన్నారు. పులివర్తి నాని కోసం ఇక్కడికి రావడం జరిగింది. కలిసికట్టుగా నానిని గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమికి విజయం కల్పించడానికి దృఢ సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. పేదవారికి ఒక సెంటు భూమి ఇస్తున్నామని చెబుతున్న వైసీపీ రాష్ట్రంలో వందల, వేలాది ఎకరాలు ఆక్రమించారన్నారు. ఐక్యమత్యంతో బలంగా ఏర్పడి ఉమ్మడి అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతానికి ప్రజా తీర్పు కూటమి గెలుపు కావాలన్నారు. మీ ప్రాంత సమస్యలను పరిష్కరించడానికి పులివర్తి నాని ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు. పులివర్తి నాని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మరోసారి స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ద్రోహి జగన్‌రెడ్డి

### *దళితులను తీవ్రంగా అవమానించిన తోట త్రిమూర్తులును ఎందుకు కాపాడుతున్నారు?*

### *- మాజీ మంత్రి పరిటాల సునీత*



రాప్తాడు (చైతన్యరథం): జగన్ రెడ్డి ప్రతిరోజు నా ఎస్సీ.. నా ఎస్టీ.. నా బీసీ అంటూ కొంగ జపం చేస్తున్నారని.. కానీ అతను ఒక ఎస్సీ ద్రోహి.. ఒక ఎస్టీ ద్రోహి.. బీసీ ద్రోహి అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మాట్లాడుతూ తోట త్రిమూర్తులుని జగన్‌రెడ్డి కాపాడటంపై తీవ్రంగా స్పందించారు. 1996లో జరిగిన "శిరోముండ నం" కేసులో విశాఖపట్నం కోర్టు వెలువరించిన తీర్పులో వైసీపీ నాయకుడు తోట త్రిమూర్తులకు శిక్ష విధించిందన్నారు. దళితుల ద్రోహులకు ఆశ్రయం కల్పిస్తున్న వ్యక్తి జగన్ అని అన్నారు. దళిత వ్యతిరేక నాయకులకు జగన్ పార్టీ బహిరంగంగా ఆశ్రయం కల్పిస్తోందన్నారు. 'నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. ఆ దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితు లపై దాడులు జరిగాయన్నారు.ఎన్.సీ.ఆర్.బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగు తున్న రాష్ట్రాల్లో ఏపీ 7వ స్థానంలో ఉందన్నారు. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారు లపై దాడులు జరగ్గా, 33మంది దళితులు హత్యకు గురయ్యారన్నారు. డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతో మందిని బలి తీసుకున్న ఈ ప్రభుత్వంపై దళితులు ఎంత ఆగ్రహంగా ఉన్నారన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుందన్నారు. కేవలం దాడులు అవమానలే కాకుండా దళితులకు సంబంధించిన అనేక పథకాలను ఎత్తివేసిన దళిత ద్రోహి జగన్ అని ఆమె వ్యాఖ్యానించారు. ఇంకా చాలామంది ఈ విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని.. తెలుగుదేశం పార్టీ గతంలో ఏం చేసిందన్నది ఒకసారి మీరే ఆలోచించుకోవాలన్నారు. ఈ సమావేశంలో రామగిరి మండల టీడీపీ కన్వీనర్ కురుబ సుధాకర్, మాజీ ఎంపిపి పరంధామ యాదవ్ పాల్గొన్నారు

# దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న జగన్‌రెడ్డి

### రాష్ట్రంలో దళితులపై నిత్యం పెరిగిపోతున్న దాడులు

### - వైసీపీ నేత తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకోవాలి - డిమాండ్ చేసిన టీడీపీ నేత కందికుంట వెంకట ప్రసాద్




కదిరి (చైతన్యరథం): దళిత ద్రోహులకు జగన్మోహన్‌రెడ్డి ఆశ్రయం ఇస్తున్నాడని, రాష్ట్రంలో నిత్యం దళితులపై దాడులు తెగబడుతున్న వారిని వెనకేసుకొస్తు న్నారని టీడీపీ నేత కంది కుంట వెంకట ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దళితులపై రోజుకో దాడి జరుగుతూనే ఉందన్నారు. వైసీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువైందని, వైసీపీ నేత తోట త్రిమూర్తులను కోర్టు దోషిగా తేల్చిందని, ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకోవాలని కందికుంట డిమాండ్ చేశారు.

1996లో జరిగిన "శిరోముండనం" కేసులో విశాఖపట్నం కోర్టు వెలువరించిన తీర్పులో వైసీపీ నాయకులు తోట త్రిమూర్తులకు కోర్టు శిక్ష విధించిందని తెలిపారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై దళితులపై ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి... దళితుడిని చంపిన అనంతబాబును వెంటబెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారని, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడిపై వైసీపీ నాయకులు దాడి చేయడమే కాకుండా సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జగన్ జమానాలో దళితులపై అణచివేత, దుశ్చర్యలకు ఇంతకు మించిన పరాకాష్ట మరొకటి ఉండదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి. ఎన్ సీఆర్ బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7 వ స్థానంలో ఉంది. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారులపై దాడులు జరగ్గా, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు. ఇలాంటి అరాచక ప్రభుత్వము పోవాలంటే మే 13న ఓటు అనే ఆయుధంతో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకత రాష్ట్ర ప్రజలుకు ఉందని వెంకటప్రసాద్ తెలిపారు.

# నవరత్నాల పేరుతో మోసాలు చేస్తున్న వైసీపీకి పతనం తప్పదు

### - 34వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల (చైతన్యరథం): నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. బుధవారం నంద్యాల 34వ వార్డు ఇన్‌ఛార్జ్ అహ్మద్ హుస్సేన్ (మారి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...



మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్‌కి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో ఫరూక్ మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంపై ఎంతో మమకారంతో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో సిమెంట్ రోడ్లు వేశారని తాగునీటి సమస్య పరిష్కరించారని నియోజకవర్గాన్ని ఫరూక్... తన సొంత ఇంటి వలె చూసుకునే వారన్నారు. నియోజకవర్గ ప్రజలంతా తన కుటుంబ సభ్యులు అనుకొని వారికి పని చేయడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. రాబోయే ఎన్నికలలో మీ ఇంటి బిడ్డలు అనుకొని ప్రతి ఒక్కరూ ఫరూక్‌ను, శబరిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , కౌన్సిలర్ జైనాబి , మాజీ కౌన్సిలర్ దస్తగిరి, సాయి రాము, నాగరత్నమ్మ జనసేన నాయకులు రవి, షబ్బీర్ గబ్బర్ సింగ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మీపై చర్యలు తీసుకోండి

**- ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మి పక్షపాత వైఖరిపై విచారణ జరిపించాలని జిల్లా ఎన్నికల అధికారులకు టీడీపీ మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావులు బుధవారం ఫిర్యాదు చేశారు. "గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రాజ్యలక్ష్మి వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 9వ తేదీన గుంటూరు పెదపలకలూరు చెక్‌పోస్ట్ వద్ద అధికారపార్టీకి చెందిన ప్రచార సామాగ్రితో వస్తున్న వాహనాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు. ఆ వాహనంలో ఎన్నికల కమిషన్ అనుమతి లేని ప్రచార సామాగ్రిని పెద్దఎత్తున గుర్తించారు. ఆ వాహనం హైదరాబాద్ నుంచి వస్తున్నట్లు, వైసీపీకి చెందిన ఆనందరావు అనే వ్యక్తి పేరుతో జెండాలు కొనుగోలు చేసినట్లు ఉంది. ఈ వ్యవహారాన్ని ఆర్వో దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా.. సదరు వాహనాన్ని విడిపించారు. 12-04-2024 తేదీన ఎన్నికల సామాగ్రిని తరలిస్తుండగా.. ఈ వ్యవహారం మొత్తం మీడియాలో రావడంతో విధిలేని పరిస్థితుల్లో తిరిగి ఫ్లైయింగ్ స్క్వాడ్ వాళ్లు కొన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు నగరంలో ఎక్కడ చూసినా వైసీపీ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, బ్యానర్లు కట్టారు.

1. ఇటీవల గుంటూరు మిర్చియార్డ్ లో గుంటూరు పార్లమెంట్, గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థులు ప్రచారం నిర్వహించి, సమావేశాన్ని కూడా ఏర్పాటుచేశారు. అందుకు కావాల్సిన పూర్తి సాక్ష్యాధారాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ముందు ఉంచడమైంది. అభ్యర్థులు ఒక్కరికి కూడా కనీసం నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు.
2. ఇప్పటికీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేకచోట్ల వైకాపా ఫ్లెక్సీలు, బ్యానర్లు, ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటోలు దర్శనమిస్తూనే ఉన్నాయి. వాటిపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
3. ఓటర్ల చేర్పులు, తొలగింపుల్లో సైతం నిష్పాక్షికత లోపించింది. ఇష్టానుసారంగా ఓట్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేశారు.
4. గుంటూరు నగరం విద్యానగర్ మసీదులో 06-04-2024 తేదీన మంత్రి విడదల రజినీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడమే అవుతుంది. దీనిపై కూడా ముస్లిం సంఘాలు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు.
5. 14-04-2024 తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాయి విసిరారని వైకాపా అభ్యర్థి, మంత్రి విడదల రజినీ కార్యాలయం వద్ద కార్పోరేటర్లు, వైకాపా నాయకులు రోడ్డుపై కూర్చొని ఆందోళనలు చేశారు. మద్యం సేవించి పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఆందోళనకారులపై కానీ, పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినవారి పట్ల కానీ ఎలాంటి చర్యలు లేవు. వీటన్నిటిపై విచారణ జరిపించి పక్షపాతంగా, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న రిటర్నింగ్ అధికారిణిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం." అని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# రాష్ట్రానికి మంచిరోజులు వస్తున్నాయి : వేగుళ్ళ

**- రాజీవ్ గృహకల్ప నందు"బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ"**

**మండపేట (చైతన్యరథం):** రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, అన్నివర్గాల వారికి మంచి జరగబోతోందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలో రాజీవ్ గృహకల్ప నందు "బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో బుధవారం మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టీడీపీ శ్రేణులతో కలసి ఇంటింటికీ పర్యటించారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అందించే సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలని ఓటర్లకు తెలియజేశారు. ప్రస్తుత ఈ అసమర్థ వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టించలేకపోయిందన్నారు. సానుభూతి కోసం జగన్ ఎన్ని వేషాలు వేసినా నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో తన డ్రామాలతో, సానుభూతితో ఓట్లు పొందాలనే సీఎం జగన్ ఆలోచనలకు ప్రజలు అంతే స్థాయిలో బుద్ధి చెప్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే గా తనను, ఎంపీ గా గంటి హరీష్ మాధుర్ గార్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా వేదికను కూల్చిన జగన్‌రెడ్డి అహాన్ని దళితులే అణిచివేస్తారు

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరివర ప్రసాద్**



**అమరావతి (చైతన్యరథం):** జగన్‌రెడ్డి పాలనలో గిరిజన జాతికి మనుగడ కోల్పోయే పరిస్థితి దాపురించిందని, జగన్‌రెడ్డి తన పాదయాత్రలో అమరావతే రాజధానని నమ్మించి అధికారంలోకి రాగానే మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేశాడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరివరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని అనంతవరం ప్రాంత గిరిజన కాలనీల్లో నరహరి వరప్రసాద్ బృందం పర్యటించింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన నాయకులు తోకల నాగభూషణం, గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ..రాజధాని ప్రాంతంలో అధిక సంఖ్యలో గిరిజనులు తీవ్రంగా నష్టపోయారన్నారు. చంద్రబాబు నాయుడు అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తే.. జగన్ రెడ్డి నిర్ధాక్షిణ్యంగా వాటిని రద్దుచేసి దళిత, గిరిజనుల నోట్లో మట్టి కొట్టారని, దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదంటే ఒక్క ఆంధ్రప్రదేశే కనబడుతోందన్నారు. చంద్రబాబు మీద అక్కసుతో ప్రజా వేదికను కూల్చిన జగన్ రెడ్డి అహం కూల్చడానికి దళిత, గిరిజనులు సిదంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గొల్లపూడిలో వైభవంగా శ్రీరామనవమి

**- వేడుకల్లో పాల్గొన్న వసంత కృష్ణప్రసాద్**



**మైలవరం (చైతన్యరథం) :** గొల్లపూడిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి సానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. బుధవారం నాడు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్లపూడి గ్రామంలో పలుచోట్ల భక్తులు చలువ పందిళ్ళ ఏర్పాటుచేసి అంగరంగ వైభవంగా సీతారామస్వాముల వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహికులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడాలి

**- నెల్లూరు రూరల్ లో వేమిరెడ్డి, కోటంరెడ్డి ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు (చైతన్యరథం):** అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడుదామని టీడీపీ నేతలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నెల్లూరు రూరల్‌లోని 24వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదని, వైసీపీ అవినీతి పాలన పట్ల ప్రజలు విసుగెత్తిపోయారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. కక్షలు, కార్పణాలతో రాష్ట్రం అదోగతి పాలైందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి చేయడంతో పాటు పేదలకు మెరుగైన సంక్షేమాన్ని అందిస్తామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావంతుల చేతుల్లో రాష్ట్ర భవిత

**- టీడీపీ నేత ఎం.శ్రీభరత్**



**గాజువాక (చైతన్యరథం):** ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు విద్యావంతులు, మేధావుల చేతుల్లోనే ఉందని విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికి, అభివృద్ధికి బాటలు వేసే టీడీపీ కూటమికి ఓటేయాలని కోరారు. బుధవారం గాజువాక కల్చరల్ క్లబ్‌లో పట్టణ ప్రముఖులు, విద్యావంతులు, మేధావులు, వ్యాపారులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రాన్ని ఒప్పించేలా కృషి చేస్తానన్నారు. విశాఖను గంజాయి విక్రయాలకు, భూకబ్జాలకు చిరునామాగా మార్చిన వైసీపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే గాజువాకలో మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. బీజేపీ, జనసేన నాయకులు నర్సింగరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు దళిత యువకుడు... ఇప్పుడు బీసీ యువకులు జగన్ డ్రామాలకి బలిపశువులు

## : టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)

- ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం
- గులకరాయి దాడి కేసులో వడ్డెర యువకులు అక్రమ అరెస్ట్
- అక్రమ అరెస్ట్ ను ఖండించిన శివనాథ్, కొమ్మారెడ్డి పట్టాభి
- పోలీసుల తీరుపై అనుమానులు
- టిడిపి నాయకుల్ని ఇరిక్కించేందుకు ప్రయత్నాలు
- పోలీసులు ఈ నాటకంలో ప్రాతధారులు కావొద్దు
- అధికారంలో రాగానే ఈ ఘటనపై సిబిఐ విచారణ
- సీపీ కాంతి రాణా టాటాను ప్రశ్నించిన పట్టాభి



విజయవాడ (చైతన్యరథం) : జగన్ గులకరాయి డ్రామాలో బిసి సామాజిక వర్గానికి చెందిన వడ్డెర యువకుల్ని బలిపశువులు చేయాలను కుంటున్నారు. వైసిపి నాయకులకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారు. రోడ్ షోలో జెండా పట్టుకుని నిలబడితే మూడొందలు ఇస్తామంటే వెళ్లిన పదిమంది వడ్డెర యువకుల్ని పోలీసులు తీసుకెళ్లారు. వారి ఆచూకీ ఇంతవరకు ఆ యువకుల తల్లిదండ్రులకి తెలియదు..జగన్ గత ఎన్నికల్లో దళితుడై కోడికత్తి శ్రీనుని బలిపశువు చేశాడు. ఇప్పుడు బిసి యువకుల్ని బలిపశువులు చేయటానికి సిద్ధపడ్డాడని టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) మండిపడ్డారు. గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం జగన్ పై గులక రాయి దాడి విషయం బిసి వర్గానికి చెందిన వడ్డెర యువకుల్ని అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసిన విషయంపై కేశినేని శివనాథ్ అధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.

**కేశినేని శివనాథ్ మాట్లాడుతూ..** జగన్ నా బిసిలు, నా ఎస్సీ, నా ఎస్టీ బిడ్డలంటూ తను అధికారంలోకి వచ్చేందుకు వారిని బలిపశువులుగా వాడుకుంటున్నాడన్నారు. జగన్ కి అధికారం దాహానికి బడుగు బలహీన వర్గాల ప్రజలు బలైవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గులకరాయి దాడి కేసులో వడ్డెర యువకుల్నే కాదు...తెలుగుదేశం నాయకుల్ని కూడా ఇరిక్కించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కొంతమంది పోలీసులు జగన్ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై డిజిపి నిజాయితీగా, నిష్పక్షపాతం గా వ్యవహరించి నిజాలు వెలికితీయాలని కోరారు. అలాగే పోలీసుల వైఖరి, వైసిపి నాయకుల తీరు గురించి ఎన్నికల కమీషన్ తోపాటు గవర్నర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ గులకరాయి దాడి కేసులో పోలీసులు వడ్డెర యువకులపై , తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు పెట్టకుండా చూడాలని ఎన్నికల కమిషన్ ను కోరతామన్నారు..జగన్ బిసి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి...వడ్డెర యువకుల్ని ఇరక్కించాలనుకోవటం అన్యాయం అన్నారు. ఆ వడ్డెర యువకుల ఆచూకీ తెలియాలి..వారిని చిత్ర హింసలకు గురి చేయటం ఆపాలి... పోలీసులు నిజాయితీగా వ్యవహరించి గులక రాయి దాడి విషయంలో నిజం వెలికితీయాలని డిమాండ్ చేశారు. జగన్ డ్రామాలు ప్రజలకు అర్థమైయాయి. ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరన్నారు. జరగబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించి...తాడేపల్లి ప్యాలెస్ గొడలు బద్దలు కొట్టడానికి సిద్ధంగా వున్నారని తెలియజేశారు.

**అనంతరం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ..** జగన్ ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసి సానుభూతి కోసం...ఓట్లు దండుకునేందుకు కుట్రలో భాగంగా ఈ డ్రామాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో విశాఖపట్టణం ఎయిర్ పోర్ట్‌లో కోడికత్తి డ్రామాకి అంకుర్వారణ జరిగింది. ఈ దాడికి సంబంధించి దళిత బిడ్డ శ్రీనుని బలిపశువును చేశాడు. తనపై హత్యాయత్నం జరిగిందంటూ గగ్గోలు పెట్టిన జగన్..అధికారంలో వచ్చిన తర్వాత ఎందుకు విచారణ చేపట్టలేదు. జగన్ డ్రామా ఆడాడు కాబట్టే ఐదేళ్లుగా కోర్టుకి రావటం లేదు. శ్రీను దాడి చేసి వుంటే ఆ విషయం కోర్టులో చెబితే శిక్ష పడుతుంది కదా? ఆ పని జగన్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. జగన్ దయవల్ల రెండుసార్లు రాజమండ్రి సెంట్రల్ జైలుకి వెళ్లినప్పుడు కోడి కత్తి శ్రీను తనని కలిసి అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని చెప్పినట్లు తెలియజేశారు. జగన్ పదవుల కోసం...అధికారం కోసం ఎవరోఒకర్ని బలి చేయటం అలవాటుగా మారింది...ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు జగన్ కి లోకువగా, చులకనగా కనిపిస్తున్నారు. అందుకే జగన్ ఆడే డ్రామాలకి వారిని బలవంతంగా బలిపశువులుగా మార్చటం ఒక అలవాటుగా మారిందన్నారు.. బడుగు బలహీన వర్గాల ప్రజలకి జగన్ తీరు అర్థమైంది. ఇలా బడుగు బలహీన వర్గాల ప్రజలను తన డ్రామాల కోసం బలిచేస్తుంటే టీడీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

జూన్ నెల నుంచి జగన్ ఇంటికే పరిమితం కానున్నాడు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రానుంది. చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో జగన్ డ్రామాలపై సిబిఐ ఎంక్వైయిరీ వుంటుందన్నారు. అందరి సంగతి అప్పుడు తప్పక తెలుస్తామని హెచ్చరించారు. దయచేసి పోలీసులు జగన్ ఆడే నాటకంలో పాత్రదారులు కావదని సూచించారు. రేపు జరగబోయే విచారణలో దోషులు గా మిగులుతారని చెప్పారు. అక్రమ అరెస్ట్ చేసిన వడ్డెర యువకుల ఆచూకీ తెలియదు..వారిని చిత్ర హింసలకు గురి చేస్తున్నారు. పైగా బొండా ఉమామహేశ్వరరావును ఈ కేసులో ఇరిక్కించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. విజయవాడ సీపీ కాంతి రాణా టాటా గులకరాయి దాడి ఘటన పై చెప్పే విషయాలు చాలా హాస్యస్పదంగా వున్నాయన్నారు. అరచేతి సైజ్ వున్న రాయి తగిలిందన్నారు. మరి రాయి మాత్రం కనిపించ లేదు.. ఆ రాయి ఏమైనా ఫ్లాయింగ్ సాసరా? జంపింగ్ స్టోనా? జగన్ కి తగిలి, ఆ తర్వాత వెల్లంపల్లికి తగిలి కనిపించకుండా పోవటానికి అని ప్రశ్నించారు. సీఎం సెక్యూరిటీగా 1480 మంది బందోబస్తుగా వున్నారు. 250 మంది పోలీసులు వారు. 200 ట్రాఫిక్ సిబ్బంది...ఏపీ ఎస్పీ నుంచి నాలుగు ప్లాటూన్లతోపాటు ఆక్టోపస్, సీఎం భద్రత కూడా ఉంది. ఇంతమంది ఉండగా కూడా ముఖ్యమంత్రి పై దాడి ఎలా జరిగిందనే విషయం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. చీకటి పడిన కారణంగా బస్సు పైకి రాలేకపోతున్నారని ప్రకటించిన సెక్యూరిటీ వాళ్లు..జగన్ ని బస్సు పైకి చీకట్లో ఎందుకు పంపించారని అనుమానం వ్యక్తం చేశారు. పైగా నిందితుడ్ని పట్టించిన వారికి రెండు లక్షల రూపాయల బహుమానం అంటూ ప్రకటించారు. ఈ బహుమానం అందుకోవటం కోసమే జగన్‌కి ఊడిగం చేసే కొంతమంది పోలీసులు జగన్ పర్సనల్ సర్వీస్ ఈ బహుమానం అందుకోవటం కోసమే బీసీ బిడ్డలను బలిపశువులుగా చూపిస్తున్నారనే అనుమానం కలగచేస్తుందన్నారు. విజయవాడలో దూసర వెల్లి వెల్లంపల్లి, కోవర్ట్ నాని ఇద్దరు ఈ నాటకానికి స్క్రీన్ ప్లే అందించారు. మీరు మీ నాయకుడు ఎన్ని డ్రామాలు ఆడినా ఓటమి తప్పదు. జగన్ ఇంటికి వెళతాడు...చంద్రబాబు ముఖ్యమంత్రిగా అసెంబ్లీ వెళతాడు... కేశినేని శివనాథ్ ఎంపి గా గెలిచి పార్లమెంట్‌కి వెళతారని చెప్పారు.

**ఇక రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్ మాట్లాడుతూ..** జగన్ నాటకాలకు అడ్డు అపు లేకుండా పోయిందన్నారు. జగన్ పై దాడి జరిగితే బస్సు అక్కడే ఆపి...విచారణ చేయకుండా..బస్సు యాత్రను ముందుకు ఎందుకు కొనసాగించారని ప్రశ్నించారు. అయేషా మీరా కేసులో సత్యంబాబు కి ఏమైందో..ఇప్పుడు వీళ్ళ పరిస్థితి అలా చేయటానికి వైసీపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. గులకరాయి డ్రామాకి సంబంధించి నిజనిజాలు రేపు సాయంత్రం లోపు బయటపెడతానని చెప్పారు.

ఇక టిఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు **మాట్లాడుతూ..** వెల్లంపల్లి, కేశినేని నాని రాజకీయ లబ్ది కోసం జగన్‌తో ఈ డ్రామా ఆడించి..ఇప్పుడు అమయాకుల్ని బలి చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు.

# పాలనా ధక్షుడు శ్రీరాముడు

## - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్





విజయవాడ తూర్పు (చైతన్యరథం): శ్రీ రామనవమి సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్, జిల్లాపరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, యువత నాయకులు గద్దె రాజేష్, గద్దె క్రాంతికుమార్లు విడివిడిగా నియోజకవర్గంలోని పలు చోట్ల జరిగిన సీతారామకళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రజాభీష్టం కోసం ఎన్నోకష్టనష్టాలకు ఓర్చి ప్రజల కోసం మంచి పరిపాలన చేశారని, రాముని పరిపాలనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీ రామనవమి ఉత్సవాలలో అన్ని వర్గాల వారు, అన్ని మతాల వారు ఉత్సాహంగా పాల్గొనడం భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని అన్నారు.

సీతారామకళ్యాణం రాష్ట్రం మొత్తం ప్రతి గ్రామంలోను జరుగుతుందని, సీతారామకళ్యాణ ఘట్టాలలోని అంతరర్థాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. భార్యభర్తలు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులంతా కలసి మెలిసి జీవించాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఉన్నత విలువలు కలిగి ఉండాలన్నారు. ప్రజలు అందించిన అధికారాన్ని దుర్వినియోగం చేయరాదని, సమాజంలో సామాజికచైతన్యం పెరగాలన్నదే సీతారాముని కళ్యాణ చరిత్ర అని గద్దె రామమోహన్ తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఉన్న సమస్య తీరి అయోధ్యలో రాముని దేవాలయం ఏర్పాటు జరిగిందన్నారు.

# చంద్రబాబుతోనే బ్రాహ్మణ సంక్షేమం సాధ్యం : ఎం.బీ.ఎస్ శర్మ



ఏలూరు (చైతన్యరథం): సీఎం జగన్ బ్రాహ్మణులను 5 ఏళ్ల నుంచి అన్ని విధాల అణిచివేస్తున్నారని ఏలూరు పార్లమెంట్ టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ ఎంబీ.యస్ శర్మ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...జగన్ 5 ఏళ్ల నుంచి బ్రాహ్మణులను అన్ని విధాల అణిచివేస్తున్నారు. ఎన్నికల ముందే జగన్ కి బ్రాహ్మణులు గొర్తొస్తారా? దేవాలయాలపై, పూజారులు, అర్చకులపై దాడులు జరిగినపుడు సీఎం ఎందుకు స్పందించలేదు? రామతీర్థంలో రాముడి విగ్రహ ధ్వంసం, అంతర్వేదిలో రథం తగులబడటం, విజయవాడ దుర్గ గుడిలో వెండి సింహాల మాయం ఘటనలపై విచారణ జరిపారా? ఆ ఘటనల్లో ఎంతమంది దోషుల్ని శిక్షించారు? కాకినాడలో వైసీపీ నేత అర్చకునిపై దేవాలయంలోనే బూతులు తిట్టి దాడి చేశారు. నిందితులపై చర్యలు తీసుకోలేదు. 5 ఏళ్లలో బ్రాహ్మణ కార్పోరేషన్ కి రూ. 1000 కోట్లు ఖర్చు దేశామని సీఎం గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ కార్పోరేషన్ ద్వారా ఒక్కరికైనా రుణాలిచ్చారా? సాధారణ సంక్షేమ పథకాలకు అర్హులు కాని వారి కోసం నాడు చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే. ఈ కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణులకు 11 పథకాలు అమలు చేశారు. 1 -5 వ తరగతి విద్యార్దులకు రూ. 5 వేలు, 6,7 తరగతి విద్యార్దులకు రూ. 7500 , 8-12 వ తరగతి విద్యార్దులకు రూ. 10 వేలు, డిగ్రీ విద్యార్దులకు రూ. 15 వేలు, బీటెక్ విద్యార్దులకు రూ. 20 వేలు, పీజీ విధ్యార్దులకు రూ. 25 వేలు ఇచ్చారు. ఇది వాస్తవం కాదా? వైసీపీ పాలనలో ఎంతమందికి కార్పోరేషన్ ద్వారా మేలు చేశారు? అందరికీ ఇచ్చిన నవరత్నాలే ఇస్తున్నారు తప్ప ప్రత్యేకంగా బ్రాహ్మణులకు జగన్ చేసిందేంటి? టీడీపీ హయాంలో బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా రూ. 235 కోట్లు ఖర్చు చేసి 1 లక్షా 63 వేల బ్రాహ్మణ కుటుంబాలకు లబ్ది చేకూర్చారు. నాడు విదేశీ విద్యకు 5 వేల మందిని పంపిస్తే నేడు కేవలం 300 లోపు విద్యార్దులను మాత్రమే విదేశీ విద్యకు పంపారు. బ్రాహ్మణులకు అన్ని విధాల మేలు చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. వైసీపీ పాలనలో బ్రాహ్మణుల ఆస్తులన్నీ అన్యాక్రాంతం చేశారు. గత ఎన్నికల్లో బ్రాహ్మణులకు ఇచ్చిన ఒక్క హామీనైనా జగన్ అమలు చేశారా? 6 సి దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు మార్చి 2019 జీవో సూచించిన దానికంటే అదనంగా జీతాలు ఇస్తామన్న హామీ ఏమైంది? దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా? దేవాలయాల్లో దూపదీప నైవేద్యం, ఇతర అర్చకుల జీతాల కోసం పంచాయితి జనాభా బట్టి రూ. 25 వేల నుంచి రూ. 30 వేలిస్తామ న్నారు ఏమైంది? జగన్ మాయలో బ్రాహ్మణులు పడొద్దని, బ్రాహ్మణ సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో బ్రాహ్మణులంతా చంద్రబాబును గెలిపించాలని శర్మ కోరారు.

# గుజరాత్‌ను చిత్తు చిత్తుగా ఓడించిన ఢిల్లీ

గుజరాత్ టైటాన్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ చిత్తుచిత్తుగా ఓడించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌పై ఢిల్లీ ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. తొలుత బంతితో చెరేగిన ఢిల్లీ.. గుజరాత్‌ను 89 పరుగులకే కట్టడిచేసింది. ముకేశ్ కుమార్ (3/14) చెలరేగడంతో 17.3 ఓవర్లలో గుజరాత్ ఆలౌటైంది. రషీద్ ఖాన్ (31: 24 బంతుల్లో, 2x4, 1x6) టాప్ స్కోరర్. ఐపీఎల్ చరిత్రలో గుజరాత్‌కు ఇదే అత్యల్ప స్కోరు.

అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు వికెట్లు కోల్పోయి 8.5 ఓవర్లలోనే ఛేదించింది. జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ (20: 10 బంతుల్లో, 2x4, 2x6) ఆది నుంచే గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సందీప్ వారియర్ వేసిన తొలి ఓవర్‌లో ఓ సిక్సర్, బౌండరీ బాది 14 పరుగులు సాధించాడు. స్పెన్సర్ జాన్సన్ వేసిన రెండో ఓవర్‌లోనూ సిక్సర్, బౌండరీ బాదాడు. అయితే ఆఖరి బంతికి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.

లక్ష్యాన్ని వేగంగా సాధించాలని దూకుడుగా ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్లు కోల్పోయింది. ఓ వైపు బౌండరీలు, మరోవైపు వికెట్లతో ఢిల్లీ ఛేదన సాగింది. అయిదో ఓవర్ వేసిన సందీప్ వారియర్ బౌలింగ్‌లో ఢిల్లీ ఏకంగా 23 పరుగులు పిండుకుంది. షై హోప్ (19: 10 బంతుల్లో, 1x4, 2x6) వరుసగా ఓ ఫోర్, రెండు సిక్సర్లు బాదాడు.

అయిదో బంతికి సిక్సర్ బాదిన అభిషేక్ పోరెల్ (15: 7 బంతుల్లో, 2x4, 1x6) ఆఖరి బంతికి క్లీన్ బౌల్డయ్యాడు. ఆరో ఓవర్‌లో రషీద్ ఖాన్ రెండు పరుగులే ఇచ్చినప్పటికీ ఢిల్లీ పవర్‌ప్లేలో 67/4 స్కోరుతో నిలిచింది. అనంతరం పంత్






(16: 11 బంతుల్లో, 1x4, 1x6) మిగిలిన పనిని పూర్తిచేశాడు. సుమిత్ (9: 9 బంతుల్లో, 2x4)తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. గుజరాత్ బౌలర్లలో సందీప్ వారియర్ రెండు, స్పెన్సర్ జాన్సన్, రషీద్ ఖాన్ ఓ వికెట్ తీశారు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ ఏ దశలోనూ పైచేయి సాధించలేదు. ముగ్గురు బ్యాటర్లు మాత్రమే రెండంకెల స్కోరును సాధించారు. ఆది నుంచే క్రమంగా వికెట్లు కోల్పోయింది. శుభ్‌మన్ గిల్ వికెట్‌తో గుజరాత్ పతనం మొదలైంది. పవర్‌ప్లేలో 30/4తో నిలచిన టైటాన్స్ 48 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రషీద్ ఖాన్ మోస్తారు ఇన్నింగ్స్ ఆడటంతో గుజరాత్ చెప్పుకోదగ్గ స్కోరు సాధించింది.

గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో వృద్ధిమాన్ సాహా (2:10 బంతుల్లో), సాయి సుదర్శన్ (12: 9 బంతుల్లో, 2x4), డేవిడ్ మిల్లర్ (2:6 బంతుల్లో), అభినవ్ మనోహర్ (8: 14 బంతుల్లో, 1x4), షారుక్ ఖాన్ (డకౌట్), రాహుల్ తెవాతియా (10బీ 15 బంతుల్లో, 1x4), మోహిత్ శర్మ (2: 14 బంతుల్లో), నూర్ అహ్మద్ (1బీ 7 బంతుల్లో) పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేశ్ కుమార్ (3/14) మూడు, ఇషాంత్ శర్మ (2/8), ట్రిస్టన్ స్టబ్స్ (2/11) తలో రెండు వికెట్లు, ఖలీల్ అహ్మద్ (1/18), అక్షర్ పటేల్ (1/17) తలో వికెట్ తీశారు.

# ఈసారి ఐపీఎల్ టైటిల్ ఆ జట్టుదే: రికీ పాంటింగ్



ఐపీఎల్-2024 సీజన్‌లో బ్యాటర్లదే హవా. సగం లీగ్ పూర్తికాకముందే రికార్డులు బద్దలవుతున్నాయి. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు రికార్డులు నమోదవుతున్నాయి. 263 స్కోరు రికార్డును అత్యంత సులువుగా ఈ సీజన్‌లో బ్రేక్ చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 277, 287 స్కోర్లతో కొత్త చరిత్ర సృష్టించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు కూడా భారీ స్కోర్లు సాధించాయి.

అయితే బ్యాటర్ల విధ్వంసానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ సీజన్‌లో బ్యాటింగ్ ఆర్డర్ స్ట్రాంగ్‌గా ఉన్న జట్టే విజేతగా నిలుస్తుందని ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. సాధారణంగా అత్యుత్తమ బౌలింగ్ ఉన్న జట్లు ఛాంపియన్‌గా నిలుస్తాయని, కానీ ఈ ఐపీఎల్ సీజన్‌లో బ్యాటర్లదే ఆధిపత్యమని తెలిపాడు. ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా భారీ స్కోరులు నమోదవుతున్నాయని పాంటింగ్ అన్నాడు.

"ఆట ఎక్కడికి వెళ్తుందో అనే ఫీలింగ్ వస్తుంది. దానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టే బాధ్యత వహించాలి. కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా. ఈ జట్టు భారీ స్కోర్లు సాధిస్తున్నాయి. ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనే దీనికి కారణమవుతుందని భావిస్తున్నా. గత మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ బ్యాటింగ్‌ను చూడండి. తన తర్వాత వచ్చే బ్యాటర్లపై నమ్మకం, జట్టులోని బ్యాటింగ్ ఆర్డర్ లోతుగా ఉంటేనే అలాంటి ఆట ఆడగలరు"

"ఐపీఎల్, బిగ్ బాష్ లీగ్ వంటి పెద్ద టోర్నమెంట్స్‌లో అత్యుత్తమ బౌలింగ్ డిఫెన్సివ్ జట్లే గెలిచాయి. కానీ ఈ ఐపీఎల్ సీజన్ భిన్నమైన నిబంధనలతో భిన్నంగా సాగుతోంది. తొలుత భారీ స్కోర్లు సాధించి, దాన్ని కాపాడుకునే బౌలర్లు ఉన్న జట్లు గెలుస్తున్నాయి. ఈ సీజన్‌లో డిఫెన్సివ్ బౌలింగ్ కంటే ఎటాకింగ్ బ్యాటింగ్ ఉన్న జట్టే ఐపీఎల్ విజేతగా నిలుస్తుందని భావిస్తున్నా" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.

కాగా, రికీ పాంటింగ్ కోచ్‌గా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ రెండు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో టాప్-15లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ ఒక్కరూ కూడా లేరు. బ్యాటింగ్ వైఫల్యంతోనే తాము మెరుగైన ప్రదర్శన చేయలేకపోతున్నామని రికీ పాంటింగ్ పరోక్షంగా చెప్పాడు.

# 'రాబిన్‌హుడ్' రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వెంకీ కుడుముల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ రాబిన్‌హుడ్. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుండి బిగ్ అప్‌డేట్‌ను మేకర్స్ నేడు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా వెల్లడించారు.

ఈ చిత్రాన్ని డిసెంబర్ 20, 2024న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. రిలీజ్ చేసిన సరికొత్త పోస్టర్‌లో హీరో నితిన్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. పోస్టర్ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్‌లు నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. రాశి ఖన్నా, రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# గేమ్ ఛేంజర్' విడుదల మరో నెల వాయిదా ?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ గేమ్ ఛేంజర్. ఈ మూవీని దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

ఇప్పటికే ఆల్మోస్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ మూవీని అక్టోబర్‌లో రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే చరణ్, దిల్ రాజు ఇటీవల పలు సందర్భాల్లో వెల్లడించారు. అయితే మ్యాటర్ ఏమిటంటే, తాజాగా గేమ్ ఛేంజర్‌తో పాటు పుష్ప 2, దేవర, కల్కి 2898 ఏడి మూవీస్ యొక్క నార్త్ రైట్స్ ని అనిల్ తడానీ దక్కించుకోవడంతో ప్రముఖ హిందీ క్రిటిక్ అండ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ తన ట్విట్టర్ లో ఆ విషయం పోస్ట్ చేసారు.

ఆ ట్వీట్ లో గేమ్ ఛేంజర్ రిలీజ్ ని నవంబర్ అని ఆయన యాడ్ చేయడంతో ఆ మూవీ యొక్క రిలీజ్ మరొక నెల వాయిదా పడిందనే అనుమానం అందరిలో మొదలైంది. అయితే పక్కాగా గేమ్ ఛేంజర్ రిలీజ్ పై క్లారిటీ రావాల్సి అంటే మేకర్స్ నుండి అఫీషియల్ కన్ఫర్మేషన్ వరకు వెయిట్ చేయాల్సిందే అని తెలుస్తోంది.

# కన్నప్పలో.. కాజల్ అగర్వాల్



మంచు విష్ణు డ్రీం ప్రాజెక్ట్ కన్నప్ప ఇంకెన్ని అద్భుతాలు సృష్టిస్తుందో, ఇంకెన్ని స్పెషల్ న్యూస్ లు వినిపిస్తాయో అనే ఆత్రుతని అంతకంతకు కన్నప్ప టీమ్ పెంచుతూనే ఉంది. నిన్న మంగళవారం బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ కన్నప్ప ప్రాజెక్ట్ లోకి ఎంటర్ అయిన అప్ డేట్ అందించారు. అదే కన్నప్పకి బిగ్ అసెట్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అంటే మోహన్ బాబు మీద అభిమానంతో ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు అనుకుంటే, అక్షయ్ కుమార్ లాంటి వారు అభిమానము కోసం రారు కదా..!

ఇక ఈ ప్రాజెక్ట్‌లో మోహన్ లాల్, కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ లాంటి క్రేజీ స్టార్స్ కనిపించబోతున్నారు. పాత్రలు ఎంత చిన్నవయినా, పెద్దవయినా వారు కనిపించారంటే ఆ చిత్రంపై ఆయా స్టార్స్ అభిమానుల్లో పిచ్చ క్రేజ్ ఉంటుంది. అందుకే కన్నప్ప స్పెషల్స్ పై అందరిలో అంతకంతకు క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇప్పుడు ఈప్రాజెక్టు లోకి మరో క్రేజీ హీరోయిన్ రాబోతుంది అని తెలుస్తోంది.

అదే కాజల్ అగర్వాల్. కాజల్ అగర్వాల్ కన్నప్పలో భాగం కాబోతున్నట్టుగా, త్వరలోనే ఆమె కన్నప్ప సెట్స్‌లో జాయిన్ అవ్వబోతున్నట్టుగా తెలుస్తోంది. అయితే అనుష్క పార్వతి పాత్రలో కనిపించబోతుంది అని ఒకసారి, నయనతార పార్వతి పాత్ర అని మరోసారి.. ఇప్పుడు కాజల్ పార్వతి పాత్రలో కనిపించే ఛాన్స్ వుంది అంటూ ప్రచారం జరుగుతుంది.

అక్షయ కుమార్ హర హర మహాదేవ అంటే శివుని రూపంలో కనిపిస్తారని క్లూ కూడా ఇచ్చారు. ప్రభాస్ నందీశ్వరుని లుక్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం కన్నప్ప షూటింగ్ రామోజీ ఫిలిమ్ సిటీలో జరుగుతుంది.

## బాలరాముడికి సూర్యతిలకం..
## లైవ్ ద్వారా వీక్షించిన ప్రధాని మోదీ



ఢిల్లీ : శ్రీరామ నవమి రోజు అయోధ్య రామ మందిరంలో అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. గర్భగుడిలోని బాలరాముడి నుదుటన సూర్య కిరణాలు తిలకంగా ప్రసరించాయి. మధ్యాహ్నం 12: 16 గంటల సమయంలో 58 మిల్లీమీటర్ల పరిమాణంతో సూర్య కిరణాలు బాలరాముడి నుదుటిని తాకాయి. కొన్ని నిమిషాల పాటు ఈ తిలకం కనువిందు చేసింది. ఈ అద్భుత దృశ్యాలను దేశ ప్రజలు టీవీ లైవ్ ద్వారా వీక్షించారు.

ఇక ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం ఈ అపురూప దృశ్యాలను తన ట్యాబ్‌లో లైవ్ ద్వారా వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ అద్భుత క్షణాన్ని చూసే అవకాశం తనకి లభించిందన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న శ్రీరామ జన్మభూమి ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచే క్షణంగా అభివర్ణించారు.

అంతకు ముందు దేశ ప్రజలకు ప్రధాని రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడి కృప వల్లే ఈ ఏడాది లక్షలాది మందితో కలిసి అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ చూడగలిగానని చెప్పుకొచ్చారు. ఆ క్షణాలు ఇప్పటికీ తన మదిలో శక్తిని నింపుతున్నట్లు చెప్పారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని పేర్కొన్నారు. మర్యాద పురుషోత్తముడి జీవితం, ఆశయాలు అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ఆధారాలవుతాయని మోదీ ఆకాంక్షించారు.

# లోక్‌సభ 'తొలి' పోరుకు రంగం సిద్ధం!

- దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు విడతల్లో పోలింగ్
- ప్రచారానికి తెర... మూగబోయిన మైకులు

సార్వత్రిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు విడతల్లో పోలింగ్ జరగనుండగా... తొలి దశ పోలింగ్‌కు సంబంధించి ప్రచారానికి తెర పడింది. రాజకీయ పార్టీల ప్రచారంతో మార్మోగిన మైకులు... బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మూగబోయాయి. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 102 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్ జరగనుంది.

తమిళనాడులో మొత్తం 39 స్థానాలు ఉండగా అక్కడ ఒకేరోజు పోలింగ్ జరగనుంది. రాజస్థాన్ 12, ఉత్తర్‌ప్రదేశ్ 8, మధ్యప్రదేశ్ 6, మహారాష్ట్ర, అస్సాం, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అయిదు చొప్పున, బిహార్‌లో నాలుగు, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర, మేఘాలయాల్లో రెండు చొప్పున, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.

**బరిలో 8 మంది కేంద్ర మంత్రులు**

తొలిదశ పోలింగ్‌లో భాగంగా మొత్తం ఎనిమిది మంది మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఓ మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. నాగ్‌పూర్ స్థానం నుంచి బరిలో ఉన్న కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ... హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఏడుసార్లు ఎంపీగా పనిచేసిన విలాస్ ముత్తెంవార్‌ను 2014 ఎన్నికల్లో ఓడించిన ఆయన... 2019లో




ప్రస్తుత మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్‌పై 2.16 లక్షల మెజార్టీతో గెలుపొందారు. అరుణాచల్ వెస్ట్ నుంచి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పోటీలో ఉన్నారు. 2004 నుంచి వరుసగా మూడుసార్లు గెలుపొందారు. ఆయన ప్రత్యర్థిగా మాజీ సీఎం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నబం తుకీ బరిలో ఉన్నారు. అస్సాంలోని డిబ్రూగఢ్ స్థానం నుంచి కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పోటీ చేస్తున్నారు. న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్, ఎల్. మురుగన్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. త్రిపురలో రెండు స్థానాలుండగా, వెస్ట్ త్రిపుర నుంచి మాజీ సీఎం బిప్లవ్ కుమార్ దేవ్ పోటీలో ఉన్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్... చెన్నై సౌత్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనపై ఓ మహిళకు భారీ జరిమానా..!

**- 270 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘన**

**బెంగళూరు :** ప్రజలు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని పోలీసులు చెబుతుంటారు. ఎందుకంటే ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనవల్ల ఇతర వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అదేవిధంగా ప్రమా దాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ పోలీసులు హెచ్చరించినా జనం పట్టించుకోరు. ఆఖరికి జరిమానాలు విధిస్తున్నా కూడా కొందరిలో మార్పు రావడం లేదు. బెంగళూరుకు చెందిన ఓ మహిళ ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 270 సార్లు ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించింది.

తన యాక్టివాపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో నడపడం, ట్రిపుల్ రైడింగ్ ఇలా ఎన్నో రకాలుగా ఆమె ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించింది. ఆమె ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు సంబంధించిన దృశ్యాలు నగరంలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. దాంతో పోలీసులు పలుమార్లు పెండిం గ్ జరిమానాలు చెల్లించాలంటూ నోటీసులు పంపారు. అయిన ఆసదరు మహిళ లెక్కచేయలేదు. జరిమానాలు చెల్లించలేదు.



మొత్తం 270 సార్లు ఆమె ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించినట్లుగా గుర్తించిన పోలీసులు.. అన్నింటికి కలిపి రూ.1.36 లక్షల భారీ జరిమానా విధించారు. ఇప్పటికైనా జరిమానా మొత్తం చెల్లించక పోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. కాగా, ట్రాఫిక్ చలానాల్ వసూలు విషయంలో బెంగళూరు పోలీ సులు చాలా స్ట్రిక్ట్‌గా ఉన్నారు. గత ఫిబ్రవరిలో నగరానికి చెందిన ఓ వ్యక్తి నుంచి రూ.3.2 లక్షల జరిమానా వసూలు చేశారు.

## 'ఆప్ కా రామరాజ్య'..
## వెబ్‌సైట్‌ను ప్రారంభించిన ఆప్



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'ఆప్ కా రామరాజ్య' వెబ్‌సైట్‌ను బుధవారం ప్రారంభించింది. రాముడి ఆదర్శాలను సాకారం చేసేందుకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నించారని ఆ పార్టీ పేర్కొంది. ఆప్ నేతలు సంజయ్ సింగ్, అతిషి, సౌరభ్ భరద్వాజ్, జాస్మిన్ షా ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం 'రామరాజ్యం' భావనతో పని చేసిందని తెలిపారు. 'రామరాజ్యం' సాకారం కోసం ముఖ్యమంత్రి కేజ్రీవాల్ గత పదేళ్లలో అద్భుతమైన విజయాలు సాధించారని చెప్పారు. మంచి పాఠశాలలు, మొహల్లా క్లినిక్‌లు, ఉచిత తాగు నీరు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కాగా, మద్యం పాలసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, శ్రీరామ నవమి రోజున తన ప్రజల మధ్య లేకపోవడం ఇదే తొలిసారి అని సంజయ్ సింగ్ తెలిపారు. తప్పుడు సాక్షుల వాంగ్మూలం ఆధారంగా నమోదు చేసిన నిరాధార కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆరోపించారు.

## భారతీయుడు అడుగుపెట్టే వరకు జాబిల్లి యాత్రలు : ఇస్రో ఛీఫ్



**అహ్మదాబాద్:** చంద్రుని ఉపరితలంపై భారతీయుడు అడుగుపెట్టేవరకు భారత జాబిల్లి యాత్రలు కొనసాగుతాయని ఇస్రో ఛీఫ్ సోమనాథ్ వెల్లడించారు. అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు.

ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... "చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక్క జాబిల్లిపై భారతీయుడు అడుగు పెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతల పై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం" అని వెల్లడించారు. భారత్ త్వరలో చేపట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. "దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్టనున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం" అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన సీఈ20 క్రయోజనిక్ ఇంజిన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందుకోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 8 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

## గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

**- కారు అదుపుతప్పి ట్రక్కును ఢీ కొట్టడంతో 10 మంది మృతి**



**గుజరాత్ :** గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ట్రైలర్ ట్రక్కును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 10 మంది అక్కడి కక్కడే మృత్యువాతపడ్డారు. నదియాడ్‌లోని అహ్మదాబాద్- వడోదర ఎక్స్ ప్రెస్‌వే పై బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారు వడోదర నుంచి అహ్మదాబాద్‌వైపు వెళ్తోంది. ఈ క్రమంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న ట్రైలర్ ట్రక్కును బలంగా ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో కారులో 10 మంది ఉన్నారు.

వారిలో ఎనిమిది మంది స్పాట్‌లోనే చనిపోగా.. మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. డెడ్‌బాడీస్‌ను రెండు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.